
# ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన "పిల్లి" దంపతులు



**కాకినాడ.పెన్ పవర్ జులై 11:**ఆంధ్రప్రదేశ్ సచివాలయం లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కాకినాడ రూరల్ నియోజక వర్గ కో ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి దంపతులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా "పిల్లి" దంపతులు కాకినాడ రూరల్ కు సంబంధించి పలు అంశాలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.గతంలో 2014-2019 తెలుగుదేశం ప్రభుత్వ హయంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా ప్రారంభించి ప్రభుత్వం మారడంతో నిలిచిపోయిన కొన్ని ముఖ్యమైన పనులకు సంబంధించి ఒక నివేదికను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లామని అలాగే నియోజక

-4 లో

పెన్ పవర్
ఉభయ గోదావరి
కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు

# ముంపు నీరు దిగేలా పూడికతీతలు, షట్టర్ల రిపేర్లు చేపట్టాలి





**అమలాపురం, పెన్ పవర్,స్టాఫ్ రిపోర్టర్,జులై 10::** ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో వరి పంట కోత దశలో ముంపు బారిన పడకుండా ముంపు ప్రభావిత ప్రాంతాలను మ్యాపింగ్ చేస్తూ ప్రభావిత ప్రాంతాలను గుర్తించి ముంపు నీరు దిగువకు పారేలా పూడికతీతలు షట్టర్ రిపేర్లు పటిష్టంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ సంబంధిత లైన్ డిపార్ట్మెంట్ అధికారులను ఆదేశించా రు .బుధవారం స్థానిక కలెక్టరేట్లో జలవనరుల వ్యవసాయ, ఉద్యాన శాఖల పనితీరుపై సమీక్షించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సేవ కేంద్రాల ద్వారా ఖరీఫ్ సీజన్లో రైతాంగానికి ఎరువులు, క్రిమిసంహారక మందులు సకాలంలో అందిస్తూ వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలు రాయితీపై అందించి అధిక దిగుబడులు సాధించే దిశగా రైతాంగాన్ని ప్రోత్సహించాలన్నారు. ఎక్కడ ఎటువంటి ఎరువులు కొరత రాకుండా ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు తరచుగా వ్యవసాయ అధికారులు రైతులకు అందుబాటులో ఉంటూ పంటల సాగునీటి యజమాన్యం సస్యరక్షణ పద్ధతులపై పొలంబడి కార్యక్రమాల ద్వారా తోడ్పాటున అందించాలని ఆదేశించారు. పంట కాల పరిమితి తక్కువగా ఉండే ఈ ప్రాంతానికి అనువైన వరి వంగడాలను ఎంపిక చేస్తూ తుఫాన్ల బెడద నుండి పంటలను కాపా డుకునే విధంగా మరియు అధిక దిగుబ డులు సాధించేలా చర్యలు చేపట్టి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాలన్నారు. వెదజల్లే విధానం పట్ల కూడా రైతాంగానికి అవగాహన పెంపొందిస్తూ ఎకరాకు రూ 6 వేల వరకు పెట్టుబడులు తగ్గే అవకాశం ఉందని అదేవిధంగా పంట కాలపరిమితిని తగ్గించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. మార్కెట్లో డిమాండ్ కలిగిన అనువైన వరి వంగడాల రకాలను కూడా ఎంపిక చేస్తూ రైతుకు గిట్టుబాటు ధరలు కల్పించాలని సూచించారు ముంపు బెడద కలిగిన ప్రాంతాలను మ్యా పింగ్ చేయడం మూలంగా పర్యవే క్షణకు సులభతరంగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. పంటలకు ఏ ఏ దశల్లో సాగునీరు పుష్కలంగా అందించాలో ఆ దిశగా వ్యవసాయ అధికారులు రైతాంగా నికి అవగాహన కల్పించడంతోపాటు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ వ్యవస్థను బలో పేతం చేయాలన్నారు. మార్క్ ఫెడ్ అనుసంధానంతో గోదాములు ద్వారా ఎక్కడ ఏ విధమైన కొరత లేకుండా ఎరువులకు రాయితీపై అవసరాల మేరకు అందించాలని ఆదేశించారు. 40 శాతం సబ్సిడీపై వ్యవసాయ యాంత్రీ కరణ పరికరాలను మంజూరు చేస్తూ పెట్టుబడి ఖర్చులను గణనీయంగా తగ్గించాలని సూచించారు. నాణ్యమైన విత్తనాలు సరఫరా చేస్తూ రైతాంగానికి భరోసాగా అండగా నిలవాలని ఆయన సూచించారు. క్వాలిటీ కంట్రోల్ వ్యవస్థను బలో పేతం చేస్తూ ఎక్కడ నకిలీలకు అవకాశం లేకుండా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. భూసారాలు మెరుగుపరిచేందుకై భూసార పరీక్షలు నిర్వహిస్తూ సూక్ష్మ పోషకాల సరఫరాను పునరుద్ధరించేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. రైతులు తమ చేతికి వచ్చిన పంటల ఉత్పత్తులను కాపాడు కునేందుకు పరికరాలను అందించేందుకు చర్యలు చేపడతామన్నారు. ఉద్యాన పంటల సాగుపై సమీక్షిస్తూ రాష్ట్రీయ కృషి వికాస యోజన, మిషన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ ఆఫ్ హార్టికల్చర్(ఎం ఐ డి హెచ్) కొబ్బరి అభివృద్ధి బోర్డు పథకాల ద్వారా ఉద్యాన పంటల సాగును మరిం తగా బలోపేతం చేయాలని ఆయన సూచించారు. స్థానికంగా లభించే కొబ్బరిలో నాణ్యమైన నూనె, కోబ్రా ఉత్పాదకత ఎక్కువగా ఉంటుందని కొబ్బరి విలువ ఆధారిత పరిశ్రమలను నాబార్డు, సూక్ష్మ చిన్న తరహా వంటి పథకాల ద్వారా పరిశ్రమల నెలకొల్పు తూ రైతాంగానికి మంచి ఆదాయం సమకూరేందుకు అన్ని విధాల ప్రోత్సహిం చాలని ఆదేశించారు. అభ్యుదయ రైతుల ద్వారా అంతర్ పంటలు సాగును చేపట్టి మిగిలిన రైతులు ఈ యొక్క సాగును ఆచరించేలా పథకాల అనుసంధానంతో పాటుపడాల న్నారు. ఎమ్ ఐ డి హెచ్ ద్వారా గోదాములు నిర్మించి కొబ్బరిని నిలువ చేస్తూ ,కొబ్బరికి గిట్టుబాటు ధర కలిగిన సందర్భంలో మంచి ధరకు అమ్ము కునే విధంగా తోడ్పాటు న%శీ%దించాలన్నా రు. కేంద్రం ప్రవేశపెట్టిన ఒకే జిల్లా ఒకే ఉత్పత్తి కింద కొబ్బరి పంట ద్వారా జిల్లా ఎంపికైందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ నుపూర్ జిల్లా వ్యవసాయ అధికారి వి బోసు బాబు, జిల్లా ఉద్యాన అధికారి బి వి రమణ ,జల వనరుల శాఖ డి ఈ శ్రీనివాసరావు ఆయా శాఖల సిబ్బంది పాల్గొన్నారు.



# మళ్లీ వస్తా

**గూడెం వైసీపీ నాయకులకు జగన్ భరోసా**

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జులై 11:** ప్రజల్లోకి మళ్ళీ వస్తానని, కార్యకర్తలు నాయకులు ధైర్యంగా ఉండాలని మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి భరోసా ఇచ్చారు. గురువారం తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయంలో తాడేపల్లిగూడెం కు చెందిన పలువు నాయకులు జగన్ ను కలిశారు. వైయస్సార్సీపి కార్యకర్తలకు నిత్యం అందుబాటులో ఉండాలని వారిని జగన్ కోరారు. రాబోయే రోజుల్లో తాను మరల ప్రజల్లోకి వస్తానని స్పష్టం చేశారు. 2029 లో రాష్ట్రంలో వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని తెలిపారు. కార్యకర్తలు నాయకులు ధైర్యంగా ఉండాలని సూచించారు. జగన్ కలిసిన వారిలో వడ్డి రఘురాం నాయుడు, తాడేపల్లిగూడెం జడ్పిటిసి ముత్యాల ఆంజనేయులు, ఆరుళ్ళ మాజీ సర్పంచ్ ఉన్నారు.

# జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టినపనులను త్వరితగతిన పూర్తి చేయాలి

**కలెక్టర్ షాన్ మోహన్ సగిలి**

**కాకినాడ.పెన్ పవర్ జూలై 11 :** జిల్లాలో జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టిన వివిధ నిర్మాణాల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు.గురువారం

-4 లో




# కలెక్టరేట్లో 35వ ప్రపంచ జనాభా దినోత్సవం




● జాయింట్ కలెక్టర్ అధ్యక్షత,నవైద్య సిబ్బంది ఆధ్వర్యంలో

**అమలాపురం పెన్ పవర్, స్టాఫ్ రిపోర్టర్,జూలై 11:** భూమి మీద జనాభా భారం. పెరుగుతున్న కొద్దీ మానవ మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందని, జనాభా పెరుగుదల ప్రభావాలని గుర్తించి పరిష్కారం అన్వేషించే అవగాహన కోసమే ప్రపంచ జనాభా దినోత్సవాన్ని జరుపు కుంటున్నామని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.నుపూర్ అజయ్ పేర్కొ న్నారు .గురువారం 35 వ ప్రపంచ జనాభా దినోత్సవం కలెక్టరేట్లో వైద్య సిబ్బంది ఆధ్వ ర్యంలో జాయింట్ కలెక్టర్ అధ్య క్షతన నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ రోజు రోజుకు పెరుగుతున్న జనాభా తద్వారా తలెత్తే దుష్పరిణామాలను ప్రజలకు వివరించేందుకు జనాభా పెరుగుదల పరిణామాలు, సమస్యలపై అవగాహన కలిగించేందుకు ప్రతి ఏడాది జూలై 11వ తేదీన ప్రపంచ జనాభా దినోత్సవాన్ని నిర్వహించడం అనవాయితీగా వస్తోందని తెలిపారు.1987, జూలై 11వ తేదీ ప్రపంచ జనాభా ఐదు బిలియన్లకు చేరుకున్న సందర్భంగా ఐక్య రాజ్యసమితి జూలై 11 ను ప్రపంచ జనాభా దినోత్సస్తవంగా గుర్తించిందన్నారు. దీంతో ప్రపంచ వ్యాప్తంగా ప్రజలలో అవగాహన తెచ్చేందుకుగాను ఐక్యరాజ్యసమితి 1989వ సంవత్సరంలో ప్రపంచ జనాభా దినోత్సవం ప్రారంభించిం దన్నారు. అభివృద్ధి చెందిన భారత దేశానికి కొత్త గుర్తింపు కుటుంబ ప్రణాళిక అనేది ప్రతి దంపతులకు గర్వకారణమనే లక్ష్యంతో ఈ ఏడాది ప్రపంచ జనాభా దినోత్సవం నిర్వహించుకుంటున్నట్లు ఆమె తెలిపారు.కుటుంబ నియంత్రణ, లింగ సమానత్వం, పేదరికం, మాతృ ఆరోగ్యం, మానవ హక్కులు వంటి జనాభా సమస్యలపై ప్రజలకు అవగాహన పెంచడమే ప్రపంచ జనాభా దినోత్సవ లక్ష్యమన్నారు జనాభా పెరుగుతూ పోతే, భవిష్యత్ తరాలకు స్థిరమైన, స్నేహపూర్వక అభివృద్ధికి అడ్డంకులను సృష్టిస్తుందనేది ప్రధాన ఆందోళన అన్నారు ప్రపంచ జనాభా సమస్యలు, సమాజ%శీ% పై జనాభా పెరుగుదల ప్రభావం గురించి అవగాహన కల్పించడం కోసం ప్రపంచ జనాభా దినోత్సవం నిర్వహించుకోవడం జరుగు తుందన్నారు భూమి మీద జనాభా భారం పెరుగుతున్న కొద్దీ మానవ మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుంద న్నారు. కుటుంబ నియంత్రణ పునరుత్పత్తి ఆరోగ్య సేవల ప్రాధాన్యత అవాంఛిత గర్భాలు మాతృ మరణాలు తగ్గించడంలో ఆరోగ్యకరమైన కుటుంబాలు ప్రోత్సహించడంలో ఈ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. అర్హులైన దంపతులకు కౌన్సిలింగ్ డోర్ టు డోర్ ప్రచారం గర్భనిరోధక సాధనాల ద్వారా అవగాహన కల్పించడం తద్వారా జనాభా నియంత్రణకు పాటుపడాలన్నారు. జనాభా నియంత్రణ పరంగా వైద్య సిబ్బంది చేపట్టిన సేవలను ప్రశంసిస్తూ ప్రశంసా పత్రాలు మెమొంటోలతో ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ వారి చేతుల మీదుగా ఘనంగా సన్మానిం చారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం దుర్గారావు దొర, అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సిహెచ్ వి భరత్ లక్ష్మి, ఆర్ బి ఎస్ కే కోఆర్డినేటర్ జాన్ లెవీ, ఐసిడిఎస్ పిడి ఎం ఝాన్సీ రాణి, గైనకాల జిస్టు డాక్టర్ శ్రావణి బి వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.




# వరదల పట్ల అప్రమత్తంగా ఉండండి

- వరదలు సమర్ధవంతంగా ఎదుర్కోటానికి ప్రణాళిక సిద్ధం చేయండి
- ఎటువంటి ప్రాణ, ఆస్థి నష్టం జరగకుండా చర్యలు
- జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్



**గంగవరం/ పాడేరు,పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్,జూలై11:** గోదావరి ,శభరి నదులకు రానున్న వరదల పట్ల అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా వుండాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ ఆదేశించారు. గురువారం ఉదయం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి సంబంధిత అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ మాట్లాడుతూ, వరదలకు సంబంధించి ఐదారు రోజుల ము0దుగానే సమాచారం వస్తుందని ఐదు రోజులు ముందుగా అవసరమైన సామగ్రిని, మేన్ పవర్ ను సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా పునరావాస కేంద్రాల ఏర్పాటు, బోట్లు, లాంచీలు, ట్రాక్టర్లు అవసరం, డీజిల్, కిరోసిన్, సోలార్ లైట్లు, తార్పాలిన్లు, దోమతెరలు, మందులు మొదలగు అవసరాలను ముందుగానే అంచనా వేసి సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. ఎటువంటి ప్రాణ నష్టం,ఆస్థి నష్టం జరగకుండా వరదలను సమర్ధవంతంగా ఎదుర్కోవడానికి అవసరమైన పక్కా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. గుర్తించిన పునరావాస కేంద్రాలను ముందుగానే సందర్శించి తగు రహదారిని గుర్తించాలని,వరద బాధితులను తరలించే సందర్భంలో భాద్యత గల సిబ్బందిని ఎస్కార్ట్ పెట్టి తరలించాలని సూచించారు. మునిగిపోయిన రహదారులకు ప్రత్యామ్నాయ రహదారులను ముందుగానే గుర్తించి చిన్న చిన్న మరమ్మత్తులు,గోతులు పూడ్చటం లాంటి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆగష్టు, సెప్టెంబర్ నెలలకు సంబంధించిన రేషన్ సరుకులు ముందుగానే పంపిణీ చేయాలన్నారు. ప్రతి పునరావాస కేంద్రం వద్ద వైద్య శిభిరాలు ఏర్పాటు చేసి అవసరమైన మందులు సిద్ధం చేయాలన్నారు.గత ఏడాది వరద బాధితులకు అందించిన సహాయ సహకారాలను దృష్టిలో పెట్టుకొని ఆ అనుభవాలతో ఈ ఏడాది కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు.పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించి అంటువ్యాధులు ప్రభాలకుండా చర్యలు తీసుకోవాలని, అందుకు అవసరమైన మందులు, స్ప్రేయర్లు, డీజిల్, ట్రాక్టర్లు,కార్మికులు, దోమతెరలు సిద్ధం చేయాలన్నారు.డీజిల్, రేషన్, ఆహార పదార్ధాల స్టోరేజ్ పాయింట్లను గుర్తించాలని, అక్కడి నుండి అవసరమైన ప్రాంతాలకు పంపించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.కంట్రోల్ రూములు, పునరావాస శిభిరాలలో 24 గంటలు విధులు నిర్వర్తించేలా డ్యూటీలు వేయాలని, వారికి నిర్వర్తించవలసిన విధుల గూర్చి తెలియజేయాలని, ఆయా ప్రాంతాలలో పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేసే విధంగా మీడియా బ్రీఫింగ్ ఇవ్వాలని అందుకు భాద్యత గల వ్యక్తుల ద్వారా,జిల్లా కలెక్టర్, జేసి,పిఒ, సబ్ కలెక్టర్లకు వివరాలు అందించాలని ఆదేశించారు.

అదేవిధంగా వరదలు తగ్గిన తరువాత చేపట్టవలసిన కార్యక్రమాల గూర్చి కలెక్టర్ వివరించారు.నీరు తగ్గినా వెంటనే బురద, చెత్తా,చెదారం తొలగింపుతో పాటు పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలని, తెగిన విధ్యుత్ వైర్లు, చెట్లకొమ్మలు తొలగింపు, గోతులు పూడ్చివేత కార్యక్రమాలు చేపట్టాలని, వీలైనంత త్వరగా పునరావాస కేంద్రాలనుండి వెనుకకు వెళ్లేందుకు సహకరించాలని సూచించారు.పాడైన బోర్లు, నిలిచిన విధ్యుత్ సరఫరా పునరుద్ధరణ, అంటువ్యాధుల నుండి రక్షణ మందులు అందించటం లాంటి చర్యలు వెంటనే చేపట్టాలని ఆదేశించారు.అన్ని శాఖల పరస్పర సహాయ సహాకారాలతో వరదలను సమర్ధవంతంగా ఎదుర్కోవాలని కలెక్టర్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# వరద ముంపున ఎదుర్కొనేలా అధికారులు సన్నద్ధంగా ఉండాలి.





● జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్

**అమలాపురం, పెన్ పవర్, స్టాఫ్ రిపోర్టర్,జూలై 11:** ధవళేశ్వరం ఆనకట్ట వద్ద దిగువకు విడుదల చేస్తున్న క్యూసెక్కుల వరదనీటి ప్రవాహ%శీ% ప్రకారం కోనసీమ జిల్లాలో గోదావరి వరదల విపత్తులను సమర్ధవంతంగా ఎదు ర్కొనేందుకు సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ సంబం ధిత అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్ నందు వరదలు విపత్తుల నిర్వహణకు సంబంధించి వివిధ శాఖల అధికా రులతో వరదలను ఎదుర్కొనేం దుకు రూపొందించిన ముందస్తు కార్యాచరణ ప్రణాళికలపై సమీ క్షించారు. అదేవిధంగా 2022 ఏడాదిలో గోదావరి నదికి వచ్చిన వరదలను ఎదుర్కొనడంలో చేప ట్టిన సహాయ పునరావాస చర్యల పైన ఆయన క్షుణ్ణంగా సమీక్షించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రామాణిక ఆపరేషన్ ప్రొసీజర్ ప్రకారం వరద హెచ్చరికలు కనుగుణంగా ఏ ఏ లంక గ్రామాలు ఆవాసాలు ముంపు బారిన పడతాయో ఆ ప్రకారం సహాయ పునరావాస కార్యక్రమాలకు నిర్వహణకు ఉపక్రమించాలని ఆదేశించారు. జిల్లా పంచాయతీ అధికారి వారు ముంపు ప్రభావిత గ్రామాలలో వరద హెచ్చరికలు కనుగుణంగా పంచాయతీ సిబ్బంది ద్వారా టామ్ టామ్ వేయించి ముంపు బాధిత గ్రామాల ప్రజలను అప్రమత్తం చేస్తూ సహాయక చర్యలు చేపట్టాలన్నారు. పారిశు ధ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.అదేవిధంగా ఆర్డబ్ల్యూఎస్ సహకారంతో సురక్షిత త్రాగునీటిని సరఫరా చేయాలని సూచించారు. కొవ్వొత్తులు గ్యాస్ లైట్లు వంటి ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై చర్యలు గైకొనాలన్నారు ఈ సహాయక చర్యలు సులభతరంగా అమలు చేసేందుకు మ్యాపింగ్ ప్రక్రియ చేయాలని ఆదేశించారు.గోదావరి హెడ్ వర్క్స్ ఇంజనీర్లు వర్షపాతం, గోదావరి నది వరద ప్రవాహం పై సింపుల్ ఫార్మేట్ లో రోజువారి వివరాలు నింపి సిపిఓ, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి వారికి నివేదిక సమర్పిం చాలని ఆదేశించారు. అదేవిధంగా కేంద్ర విపత్తుల నిర్వహణ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థల విపత్తు హెచ్చరికలు ముందస్తు సూచనలను కూడా సిపిఓ పరిగణనలోకి తీసుకుని అప్రమత్తం చేయాలన్నారు. మత్స్యశాఖ గజ ఈతగాళ్లను సహాయక చర్యల కొరకు మోటార్ మేకనైజ్డ్ బోట్లను ఆయిల్ ఇంజన్ బోట్లను సిద్ధం చేయాలన్నారు. పెర్రిసు ఫంట్స్ ఆపరేషన్ సేఫ్టీ మెజర్మెంట్స్ ప్రకారం నిర్వహించా లన్నారు. జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారులు వరద గ్రామాలలో మరియు పునరావస కేంద్రాల వద్ద శిబిరాలు ఏర్పాటు చేసి వైద్య సేవలు అందించాలని ముందస్తు చర్యల్లో భాగంగా ముంపు గ్రామా లలో మంచానికే పరిమిత మైన వ్యాధిగ్రస్తులు, గర్భిణీల ప్రసవ తేదీలను బట్టి ముందస్తుగా సమీప ఆరోగ్య కేంద్రాల కు తరలించాలన్నారు. అన్ని రకాల ఔషధాలు ముందు గా సిద్ధం చేసుకోవాలని ఆరోగ్య కేంద్రాలలో విద్యుత్తుకు ప్రత్యేకమైన జనరేటర్లు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అత్యవసర వైద్య సేవలు కొరకు వాహనాలను సిద్ధం చేసుకోవాలన్నారు. జిల్లా నీటి యజమాన్య సంస్థ స్వచ్ఛందంగా మానవ వనరులను సహాయక సేవల కొరకు నియమించాలన్నారు పశుసంవర్ధక శాఖ లంక గ్రామాలలో పశు వులను సమీప మెట్ట ప్రాంతా లకు తరలించి పశుగ్రాసం దానాలు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా స్త్రీ సంక్షేమ శాఖ గర్భిణీలు, బాలింతలు చిన్నారులకు పోషకాహారం అందిస్తూ అదేవిధంగా టేక్ హోమ్ రేషన్ కూడా సరఫరా చేయాలన్నారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ కమ్యూనిటీ మేనేజ్మెంట్ ప్లాన్ తో అవగాహన కార్యక్రమాలు గ్రామ సమాఖ్య ద్వారా నిర్వహించి అప్రమత్తం చేయాలన్నారు. పునరావాస కేంద్రాలలో స్వయం సహాయక సంఘాల మహిళలు వంటావార్పు విషయంలో సహకారం అందించాలన్నారు. ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్లు ముంపు గ్రామాలలో సురక్షిత త్రాగునీరు ట్యాంకర్లు క్యాన్లు ప్యాకెట్లు ద్వారా అందించాలని సూచించారు సామాజిక రక్షిత త్రాగునీటి స్కీముల వద్ద జనరేటర్లు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ముంపు గ్రామాలలో పాఠశాలలకు వరద ఉన్న సమయంలో సెలవులు ప్రకటించాలని సూచించారు జిల్లా పౌరసరఫరాల అధికారులు ముంపు ప్రభావిత గ్రామాలలో ఉన్న 94 చౌక్ ధరల దుకాణాలలో నిత్యావసరాలు ఎక్కువ మోతాదులో నిలువ చేయాలని ఆదేశించారు. రహదా రులు భవనాల శాఖ పవర్ రంపాలు జెసిబి లు రాడ్ల క్లియరెన్స్ కొరకు ఏర్పాటు చేసుకోవాలన్నారు. పంచాయతీరాజ్ శాఖ గ్రామాలలో విలేజ్ కల్వర్టులు పవర్ కట్టర్స్ జెసిబి లు సిద్ధం చేసుకుని పునరా వాస కార్యక్రమాలు చేపట్టాలన్నారు వరదలు అనంతరం రోడ్ల రిపేర్లు చేపట్టాలన్నారు అగ్నిమాపక విపత్తుల స్పందన విభాగం సహా యక చర్యల నిమిత్తం ఆస్కా లైట్లు మెన్ మెటీరియల్ ను సమకూర్చుకోవాలన్నారు. జల వనరుల శాఖ ఇంజనీర్లు ఏటిగట్లు బలహీ నంగా ఉన్నచోట పథకాలకు రక్షణ చర్యల కొరకు ఇసుక బస్తాలు తదితర సామాగ్రి సమకూర్చుకోవాలన్నారు ఏపీ ట్రాన్స్కో వారు విద్యుత్ పునరుద్ధరణ కొరకు మెటీ రియల్ మానవ వనరులుసిద్ధం చేసుకోవాలన్నారు. గోదావరి వరదలు విపత్తుల సహాయక చర్యల కొరకు జిల్లా ప్రధాన కేంద్రంలో టోల్ ఫ్రీ నెంబర్ 08856-293104 ఏర్పాటు చేయ డం జరిగిందన్నారు. రెవిన్యూ డివిజనల్ అధికారులు వరదలు వర్షపాతం హెచ్చరికలు కనుగుణంగా ఆయా స్థాయిలలో సహాయక చర్యలను చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ నుపూర్ అజయ్, జిల్లా రెవెన్యూ అధికారి ఎం వెంకటేశ్వర్లు, ఆర్డీవోలు ఎస్ సుధాసాగర్, జి కేశవర్ధన రెడ్డి, జెవివి సత్యనారా యణ, జిల్లాస్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# జనాభా నియంత్రణపై అవగాహన అవసరం



**పోదూరు పెన్ పవర్, జులై-11:** జనాభా నియంత్రణపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగిఉండడం అవసరమని పోదూరు పీహెచ్సీ వైద్యురాలు సుప్రజ అన్నారు. పోదూరు పీహెచ్సీలో గురువారం ప్రపంచ జనాభా దినోత్సవంపై ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సుప్రజ నూట్లాడుతూ జనాభా నియంత్రణపై ప్రజలు అవగాహన అవసరమన్నారు. బిడ్డకు బిడ్డకు ఎడం ఉండేందుకు తాత్కాలిక పద్ధతులు ఉన్నాయని, వాటిని పాటించవచ్చన్నారు. ఒకరు, ఇద్దరు పిల్లలు సరిపోతుందనా 0టే-శాశ్వత పద్ధతులు పురుషులకు వెసక్టమి, స్త్రీలకు ట్యూబెక్టమి వంటి పద్ధతులు పాటించవచ్చన్నారు. యునైటెడ్ నేషన్స్ పాపులేషన్ ఫండ్(యుఎన్ఎఫ్పిఎ) సమన్వయంతో ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమం (యుఎన్డిపి) సంయుక్తంగా ప్రతీ ఏడాది ఒక్కో లక్ష్యాన్ని నిర్ణయిస్తున్నాయన్నారు. ఈ ఏడాది 'ఎవరినీ వదిలిపెట్టవద్దు, ప్రతి ఒక్కరినీ లెక్కించండి' అనే లక్ష్యాన్ని నిర్ణయించారన్నారు.

**కుష్టుపై అప్రమత్తత అవసరం.**

కుష్టు వ్యాధి పట్ల అప్రమత్తత అవసరమని డిప్యూటీ పేరామెడికల్ అధికారి రాంప్రసాద్ అన్నారు. పోదూరు. పీహెచ్సీలో.. ఏఎన్ఎంలు, హెచీలు, ఆశా కార్యకర్తలకు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యురాలు సుప్రజ, డీపీవో రాంప్రసాద్ మాట్లాడుతూ మచ్చలపై అవగాహనలేక, అశ్రద్ధ చూపడంతో వ్యాధిగ్రస్తుల సంఖ్య పెరుగుతుందన్న అంచన ఉందన్నారు. ఏటా రెండుసార్లు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించడమైనదన్నారు. ఈ నెల 18 నుంచి ఆగష్టు 2వ తేదీ వరకు ప్రత్యేక సర్వే నిర్వహిస్తారన్నారు. పీహెచ్సీ పరిధిలో 55 బృందాలు ప్రతి రోజు 20 నుంచి 25 కుటుంబాలను సర్వే చేసి మచ్చలుంటే నిర్ధారణ పరీక్షలకు పంపుతారన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకొని వ్యాధి పట్ల అప్రమత్తత కలిగి ఉండాలన్నారు. ముందుగా వ్యాధిని గుర్తించడంతో నయం చేయవచ్చని తెలిపారు. కార్యక్రమంలో సీహెచ్వో సత్యనారాయణ, సూపర్వైజర్ నారాయణమూర్తి, సిబ్బంది పాల్గొన్నారు.

# శుభ్రతతోనే వ్యాధులు దూరం



● సర్పంచి పర్యవేక్షణలో పారిశుద్ధ్య పనులు





**పోదూరు, పెన్ పవర్, జులై -11:** పరిసరాలు, వ్యక్తిగత శుభ్రతతోనే వ్యాధులు దూరం చేయవచ్చని సర్పంచి దొమ్మేటి శ్రీను అన్నారు. గ్రామంలో డ్రెయినేజీలో పేరుకుపోయిన చెత్తాచెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగింపు పనులను గురువారం ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాన్ని ప్రతిఒక్కరు ఇల్లుగా భావించి చెత్తను ఆరుబైట, డ్రెయినేజీల్లో వేయరాదన్నారు. వ్యర్థాలను బయట పారవేయడంతో మురుగు పారక సమస్యను మనమే తయారు చేసుకుంటున్నామన్నారు. స్వచ్ఛతకు ప్రతిఒక్కరు భాగస్వాములు అయినప్పుడే పంచాయతీకి పారిశుద్ధ్య పనులు సులభతరమవుతాయన్నారు. పంచాయతీలకు, సిబ్బంది చేసే పనులకు పరోక్షంగా సహకరిస్తున్నట్లేనని పేర్కొన్నారు. మట్టపర్రును స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రజలందరూ ముందుకు రావాలని కోరారు. మురుగు నిలిచిపోవడం, ఖాళీ స్థలాల్లో పిచ్చిమొక్కలు పెరగడంతో దోమలు వ్యాప్తి చెందే ప్రమాదం ఉందన్నారు. దీంతో ప్రాణాంతక వ్యాధులు విషజ్వరాలు ప్రబలే అవకాశం ఉందన్నారు. పరిసరాలను పరిశుభ్రం ఉంచుకుంటే సంపూర్ణ ఆరోగ్యం మన సొంతమని ప్రతిఒక్కరు గుర్తించాలన్నారు.

# స్త్రీ, శిశు సంక్షేమమే ప్రభుత్వం ధ్యేయం: సీడీపీవో

- ఇందిర పిల్లలు, గర్భిణులు, బాలింతలు ఆరోగ్యంపై శ్రద్ధ చూపాల్సిందే
- అంగన్వాడీ కేంద్రాల పరిశుభ్రత నాణ్యమైన ఆహారం అందజేత
- ఆపదలో ఉన్న మహిళలను అండగా ఒన్ స్టాప్ సెంటర్

**పోదూరు, పెన్ పవర్, జులై- 11:** స్త్రీ, శిశు సంక్షేమమే లక్ష్యంగా అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే బాలలు, గర్భిణులు, బాలింతలు ఆరోగ్యమే ధ్యేయంగా ప్రభుత్వం కృషి చేస్తోందని ఐసీడీఎస్ సీడీపీవో సీహెచ్ ఇందిర అన్నారు. పోదూరు ఎంపీడీవో కార్యాలయంలో ఐసీడీఎస్, వైద్యశాఖ, మెప్మా, ఎన్ఆర్ఆజీఎస్ సంయుక్త ఆధ్వర్యంలో 'మిషన్శక్తి' కార్యక్రమంపై గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీవో ఇందిర మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యంపై అంగన్వాడీ కార్యకర్తలకు అవగాహన కల్పించారు. ఎప్పటికప్పుడు ఆరోగ్య సూచనలు వారికి వివరించాలన్నారు. నాణ్యమైన సరకులను అందించాలని సూచించారు. కేంద్రాల పరిసరాల్లో పరిశుభ్రంగా ఉంచాలన్నారు. డెంగ్యూ, మలేరియా దోమలు వ్యాప్తి చెందకుండా విషజ్వరాలకు గురికాకుండా పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా చూడాలన్నారు. పిల్లలకు కాచి చల్లార్చిన నీటిని అందించాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల్లోని పిల్లలు ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలని తల్లిదండ్రుల నుంచి ఎటువంటి ఫిర్యాదులు అందిన తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**ఆపదలో మహిళలకు అండగా ప్రభుత్వం..**

ఆపదలో ఉన్న మహిళలను ఆదుకోవడం ప్రభుత్వ ధ్యేయమని ఒన్ స్టాప్ సెంటర్ కేస్ వర్కర్ పి. పూజిత అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈవ్ టీజింగ్, గృహ హింస, వ్యభిచార వృత్తిలో నెట్టబడడం, వదిలివేయబడడం, ఆదరణ, సంరక్షణ అవసరం కావడం, తాత్కాలిక పునరావసం అవసరం, కట్నం వేధింపునకు గురికావడం, పోలీస్టేషన్లో హింసకు వ్యతిరేకంగా కేసులు నమోదు కాకపోవడం వంటి సమస్యలతో ఇబ్బందులు పడుతున్న మహిళలకు అండగా ప్రభుత్వం ఉందన్నారు. చట్టాలను సరిగా వినియోగించుకోలేని మహిళలు ఆపదలోకి నెట్టబడుతున్నారన్నారు. వైద్య, న్యాయ సహాయం, వివాహాల ముందు అవసరమయ్యే అవగాహన, వ్యక్తి పరమైన విచారణ వంటి సహాయాలను' ప్రభుత్వం ఉచితంగా కల్పిస్తుందన్నారు. పిల్లలను చదివించడం, సంరక్షించడం వంటి సదుపాయాలను కల్పిస్తుందన్నారు. దీనికి సంబంధించి జూన్ 31 నుంచి అక్టోబరు 12 వరకు వంద రోజులు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలోని పాలకోడేరులో కేంద్రం ఉందని, అత్యవసర సేవల కోసం 181 నెంబరుకు ఫోన్ చేయవచ్చని తెలియజేశారు.




# ప్రజల సమస్యే ప్రధాన ఎజెండా

ఎమ్మెల్యే బొలిశెట్టి



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జులై 11:** ప్రజల సమస్యే తమ ప్రభుత్వ ప్రధాన ఎజెండా అని తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. పట్టణంలోని నన్నయ యూనివర్సిటీ నుంచి ఎన్ హెచ్ 16 అండర్ పాస్ వరకు వెళ్లే సిసి రోడ్డు నిర్మాణం, ఏరియా ఆసుపత్రి తూర్పు గేటు సిసి రోడ్, అగ్గిపెట్టెల కంపెనీ వద్ద సిసి రోడ్డు నిర్మాణాలకు శుక్రవారం ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం పది వేల మంది విద్యార్థులు గణేష్ నగర్ రహదారి గుండా రాకపోక లు సాగిస్తారన్నారని తెలిపారు . వారందరి ఆకాంక్ష మేరకు ఈ రహదారిని నిర్మిస్తున్నట్లు తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో కొంతమంది తమ పొలాల వద్దకు ఇక్కడ రహదారి నిర్మించాలని ప్రయత్నిం చారన్నారు. తాను మున్సిపల్ చైర్మన్ గా ఉన్న సమయంలోనే ఈ రహదారిని మంజూరు చేయించామని గుర్తు చేశారు. అప్పుడే జిల్లా పరిషత్ చైర్మన్ ముళ్లపూడి బాపిరాజు సహకారంతో ఈ రోడ్డు నిర్మాణం చేపట్టే ప్రయత్నం చేసినా అప్పటికే ఎన్నికలు రావడంతో రోడ్డు నిర్మాణం నిలిచిపోయిందన్నారు.ఈ రహదారికి కొండలమ్మ ఆలయం, ఎస్వీఆర్ సర్కిల్ వరకు అవుట్ లెట్ నిర్మిస్తామన్నారు. పట్టణ ప్రజలకు మూడు పూటల నీరందించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రహదారులను ఆక్రమించ వద్దని, వ్యాపారులు సహకరించాలని కోరారు. త్వరలోనే తాడేపల్లిగూడెం కు క్రికెట్ స్టేడియం మంజూరు కాబోతుంద న్నారు. టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ వలవల బాబ్జి, బీజేపీ నేత ఈతకోట తాతాజీ, శశి విద్యాసంస్థల అధినేత బూరుగుపల్లి వేణుగోపాలకృష్ణ మాట్లాడారు. ఏపీ నిట్ రిజిస్ట్రార్ దినేష్ శంకర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ జి మురళీ కృష్ణ, కాళ్ళ గోపి, గురుజు సూరిబాబు, డిప్యూటీ ఇంజనీర్, అసిస్టెంట్ ఇంజనీర్ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాల దిగుబడికి పశుగ్రాసం ప్రాధానం: ఏడీ జాన్సన్

- పశుగ్రాసంపై రైతులకు అవగాహన
- సందేహాలపై సంప్రదించవచ్చన్న ఏడీ జయకర్, వైద్యాధికారి మహేష్కుమార్

**పోదూరు, పెన్ పవర్, జులై- 11:** పశువుల్లో పాల దిగుబడి గణనీయంగా పెరగాలంటే పశుగ్రామం ప్రధానమైనదని పోదూరు పశువైద్య ప్రాంతీయ ఆసుపత్రి సహాయ సంచాలకుడు పి.జయకర్ జాన్సన్ అన్నారు. పశుగ్రాస వారోత్సవాల్లో భాగంగా గురువారం పోదూరులో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాల దిగుబడిలో పశుగ్రాసంగా సూపర్ సేపియర్ ప్రాముఖ్యతను రైతులకు వివరించారు. మండల పశువైద్యాధికారి మాట్లాడుతూ పాల దిగుబడి విషయంలో పశువులు చూడి కట్టడం విషయంలో పశుగ్రాసం మేలు చేస్తుందన్నారు. మేలు జాతి పశుగ్రాసం సీవో-3, 4, 5, ఎపిబిఎన్, లూసీన్, బెర్సీన్ల ప్రాముఖ్యతను వివరించారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పాల దిగుబడిని పొందే విధానాన్ని తెలిపారు. పశుపోషణలో పాటించాల్సిన మెలకువలు గురించి రైతులకు సవివరంగా తెలియజేశారు. రాష్ట్రీయ గోకుల్ మిషన్ వారు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పెయ్యదూడలు మాత్రమే పుట్టే వీర్యంను మండలంలోని రైతులకు అందించాలనే ధ్యేయంతో పశుసంవర్ధకశాఖ సిబ్బంది సమీక్ష సమావేశం నిర్వహించారు.

# జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టినపనులను త్వరితగతిన పూర్తి చేయాలి

- 3 పేజి తరువాయి

కలెక్టరేట్ లో జిల్లాలో జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టిన పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ షాన్ మోహన్..జిల్లా నీటి యాజమాన్య సంస్థ, పంచాయతీరాజ్ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. జిల్లాలో జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో గతంలో చేపట్టిన ఆర్బీకే, సచివాలయాలు, హెల్త్ క్లినిక్, డిజిటల్ లైబ్రరీ నిర్మాణాల పురోగతి అదేవిధంగా సీసీ డ్రైన్లు, సీసీ రోడ్ల పనుల వివరాలపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో జిల్లాలో చేపట్టిన పనులు ప్రస్తుతం ఏయే దశలలో ఉన్నాయో వివరాలు సేకరించి నివేదిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా పిఠాపురం నియోజకవర్గానికి సంబంధించి వివిధ దశల్లో ఉన్న 11 డ్రైన్స్, 19 సీసీ రోడ్ల, 230 ప్రభుత్వ భవనాల పనులపై ప్రత్యేక దృష్టి పెట్టి త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ అధికారులకు స్పష్టం చేశారు. కొత్త పనులకు సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు.సమావేశంలో డ్వామా పీడీ ఎ. వెంకటలక్ష్మి, పంచాయతీరాజ్ సూపరింటెండెంట్ ఇంజనీర్ రవీంద్ర, జిల్లా ఉపాధి శిక్షణ అధికారి జి శ్రీనివాసరావు, పెద్దాపురం డీఎల్డీవో కెవిన్వీ ప్రసాద్ రాజు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన "పిల్లి" దంపతులు

- 3 పేజి తరువాయి

వర్గంలో విజయరాయుడుపాలెం గ్రామానికి చెందిన కె.సూర్యప్రకాశ్ బ్రెయిన్ డెడ్ అవ్వడంతో వారి కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సాయం కోరామని అలాగే మరికొంతమందికి వైద్యానికి సంబంధించి ముఖ్యమంత్రి సహాయ నిధి కోరామన్నారు.రూరల్ నియోజక వర్గ పలు సమస్యలు,ఇతర సంక్షేమ కార్యక్రమాలపై చంద్రబాబు సానుకూలంగా స్పందించారని త్వరలోనే వీటిపై కార్యచరణ తెలుపుతామని అన్నారని పిల్లి దంపతులు అన్నారు.

# నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**పోదూరు, పెన్ పవర్, జూలై 11:**

పెనుమదం, పోదూరు విద్యుత్తు ఉప కేంద్రాల పరిధిలో 33/11 కేవీ విద్యుత్తు లైన్లు మరమ్మత్తులు, చెట్ల కొమ్మల తొలగింపు తదితర పనుల నిమిత్తం పోదూరు మండలంలో పెనుమదం, అప్పన్న చెరువు, గుమ్ములూరు, పైడావ, పోదూరు, కవిటం, వేడంగి, మట్టపర్రు, మినిమిమించిలిపాడు, గ్రామాలకు శుక్రవారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఈఈ బళ్ళ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారుల సహకరించాలని ఆయన కోరారు.

# దోమల నిర్మూలన, వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన కార్యక్రమాలు .

-మున్సిపల్ కమిషనర్ మనోహర్.



**అమలాపురం టౌన్,పెన్ పవర్,జూలై11:**అతిసార కేసుల నియంత్రణ చర్యల్లో భాగంగా,వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు మరియు వర్షాకాలంలో దోమల నివారణ కొరకు జూలై 1వ తేది నుండి సెప్టెంబరు, 30వ తేదీ వరకు అమలాపురం పురపాలక సంఘం పరిధిలో కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని,ఈ కార్యక్రమంలో భాగంగా 15 సచివాలయలలో 274 క్లస్టర్లుగా విభజించి, అందు 107 వార్డు సెక్రటరీలను మరియ 15 మంది సిబ్బందిని సూపరు వైజర్లుగా నియమించడం జరిగిందని, ఈ కార్యక్రమాలు ద్వారా ప్రజలకు అవగాహన కల్పించుటలో భాగముగా ప్రతీ శుక్రవారం డ్రై డేగా పాటిస్తూ ఆయా వార్డులలో ప్రతీ ఇంటిలో దోమల నివారణ, వ్యక్తిగత పరిశుభ్రత, మంచి నీటి వినియోగం మరియు తదితర అంశములపై మరియు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత గురించి ప్రతి ఇంటికి పురపాలక సంఘ సిబ్బంది వెళ్ళి డయేరియా గురించి తీసుకోవలసిన జాగ్రతలు గురించి వివరించడంతో పాటు త్రాగునీటి పైపులైను లీకేజీలును గుర్తించడం, వెంటనే లీకేజీలును అరికట్టడం,పాఠశాలలు, అంగన్ వాడీ కేంద్రాలు, ఇతర ప్రాంతాలలో పరిశుభ్రంగా ఉండేటట్లు చేయడం, సురక్షితమైన త్రాగునీరు అందేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అదేవిధంగా

డయేరియా వ్యాధి ప్రభలకుండా (వ్యాప్తి చెందకుండా) ప్రజలకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు సిబందిచే బృందాలుగా పంపి, ప్రజలకు పాఠశాలల విద్యార్థులకు, అంగన్వాడీ పిల్లలకు విస్తృతంగా అవగాహన కల్పించడం జరుగుతుందని,

అదేవిధంగా అమలాపురం మునిసిపాలిటీ కంట్రోల్ రూమ్ నందు ప్రత్యేక్ష టాస్క్ ఫోర్సు ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు పర్యవేక్షించడానికి ఫోన్ నెం.9121233006 ద్వారా దోమల నివారణ, వ్యక్తిగత పరిశుభ్రత మంచినీటి వినియోగము,డయేరియా వ్యాధి నివారణ తదితర అంశాలపై అధికారులచే తక్షణమే చర్యలు తీసుకోవడం జరుగుతుందని అమలాపురం మున్సిపల్ కమిషనర్ ఎస్ మనోహర్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

# గర్భస్థ శిశువులను కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిదీ




**జగ్గంపేట, పెన్ పవర్, జూలై 11 :** గర్భస్థ శిశువులను కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపైనా ఉందని జగ్గంపేట పి హెచ్ సి వైద్యురాలు డాక్టర్ భాగ్యలక్ష్మి అన్నారు. జగ్గంపేట ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో గురువారం ఐసీడీయస్, వైద్యఆరోగ్యశాఖ, పోలీసు సిబ్బందికి లింగ నిర్ధారణ నిషేధచట్టం, ఇతర అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జగ్గంపేట సీడీపీవో పూర్ణిమ హాజరయ్యారు. ఈ సందర్భంగా సిడిపిఓ పూర్ణిమ మాట్లాడుతూ మిషన్ శక్తి లో భాగంగా మహిళలు, బాలల చట్టాలపై జూన్ 21 నుంచి అక్టోబరు 4 వరకు 100 రోజులపాటు గ్రామ, మండల స్థాయిలో అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో సుఖప్రసవాలు పెరిగేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. నవజాత శిశువుల సంరక్షణ, వ్యాధుల నివారణకు ప్రభుత్వం రూ.5వేలు అందజేస్తుందన్నారు. స్కానింగ్ సెంటర్లలో అల్ట్రాసౌండ్ వైద్య పరీక్షలను లింగ నిర్ధారణకు ఉపయోగించడం చట్టరీత్యా నేరమ న్నారు. లింగనిర్ధారణ పరీక్షలు నిర్వహించే స్కానింగ్ సెంటర్లపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో సూపర్వైజర్ సునీత, ఎస్ అమ్మాజీ అంగన్వాడీ, వైద్యసిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ ఆధ్వర్యంలో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు



**కొవ్వూరు, పెన్ పవర్, జులై 11:**కొవ్వూరు పట్టణం 3వ వార్డులో డ్రైనేజీలలో పేరుకుపోయిన చెత్తను జనసేన పార్టీ ఆధ్వర్యంలో తీయించడం జరుగుతుందని జనసేన పార్టీ కొవ్వూరు టౌన్ అధ్యక్షులు దేగల రాము అన్నారు. ఈ సందర్భంగా దేగల రాము మాట్లాడుతూ వర్షాకాలంలో డ్రైనేజీలు చెత్తతో నిండిపోయి నీరు వెళ్లే మార్గం లేక దోమలు ఎక్కువగా సంచరించడం వలన పట్టణ ప్రజలు పలు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఈ ఇబ్బందులు దృష్టిలో పెట్టుకుని మున్సిపాలిటీ అధికారులతో మాట్లాడి వెంటనే పారిశుద్ధ్య పనులను చేయించడం జరిగిందని తెలియజేశారు. అదేవిధంగా డ్రైనేజీలలో దోమల నివారణకు స్ప్రే కొట్టించడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పోలిశెట్టి శివ, గంగుమళ్ళ స్వామి, టీడీపీ నాయకులు పెద్దాడ ఏసులంక బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 73వ ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ఆవిర్భావ దినోత్సవం.





**అమలాపురం టౌన్, పెన్ పవర్ , జూలై 11:**ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ 73వ ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమం అమలాపురం డిపోలో ఘనంగా నిర్వహించారు

ఈ కార్యక్రమానికి రీజనల్ సభ్యులు ఎన్ సి హెచ్ రావు అధ్యక్షతన, డిపో కమిటీ కార్యదర్శి కామ్రేడ్ ఎస్ ఎస్ వి గణేష్ నాయకత్వంలో జరిగింది.

ఏ టి యు సి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ కె. సత్తిబాబు ముఖ్య అతిథిగా హాజరై యూనియన్ పతాక ఆవిష్కరణ చేశారు.

ఈ సందర్భంగా రీజనల్ కార్యదర్శి జి చిరంజీవి మాట్లాడుతూ 1932 లో

నిజాం సంస్థాను రైల్వేకు లింక్ గా రోడ్డు ట్రాన్స్పర్ డిపార్ట్మెంట్ గా పరిమిత బస్సులు తో ప్రారంభించడం జరిగిందని, అదేవిధంగా 1952 కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అజమాయిషీ లో ఏపీ ఎస్ ఆర్టీసీ ఆవిర్భవించిందని ఈ ఆంధ్రప్రదేశ్ రోడ్డు ట్రాన్స్పర్ కార్పొరేషన్ అనే ప్రభుత్వరంగ సంస్థ ఏర్పడిన

నాటి నుంచి నేటి వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అతిపెద్ద రోడ్డు రవాణా పాసింజర్ సంస్థ గా బాధ్యతలు నిర్వహించి విభజన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి ప్రజారవాణా కు ప్రాతినిధ్యం వహిస్తుందని పేర్కొన్నారు.అదేవిధంగా తోటి ఉద్యోగులకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

జోనల్ కమిటీ బాధ్యులు కె.వి.వి. యస్.నారాయణ మాట్లాడుతూ ఏపీపిటిడి సంస్థ అధికారులు

గత ఎండీ సుదర్శన బాబు ఇచ్చిన

ఉద్యోగుల క్రమశిక్షణా మార్గదర్శకాలు సర్క్యులర్ 1/19 జీవో ను సంస్థ అధికారులు ఉల్లంఘిస్తున్నారని ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పోలిశెట్టి దామోదర ఈడీ కి లెటర్ ఇవ్వడం జరిగిందని దీనిపై జోనల్ మేనేజర్ సానుకూలంగా స్పందించి

1/19 ఆచరణలో అమలు జరిగేలా చర్యలు తీసుకుంటామని వ్రాత పూర్వకంగా సమాధానం ఇచ్చారని కె.వి.వి.యస్ ఉద్యోగులకు వివరించారు. ఈ కార్యక్రమాలు బాగంగా ఆర్టీసీ

ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు దొమ్మేటి రాధాకృష్ణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ఆర్టీసీ కార్మికులు, కార్మిక కుటుంబాలు తమ ఓట్లు వేసి గెలిపించారని,నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం ఆర్టీసీ సంస్థకు, ఉద్యోగులకు న్యాయం చేయాలని రిటైర్ ఉద్యోగులు సమస్యలు కూడా పరిష్కారం లభిస్తుందని ఆశిస్తున్నామని రాధాకృష్ణ వెల్లడించారు.ఈ సందర్భంగా

ముఖ్య అతిథిగా హాజరైన కార్మిక నేత కామ్రేడ్

కె.సత్తిబాబు మాట్లాడుతూ గత రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులను సంస్థ ను రెండుగా విభజన చేసి ఉద్యోగుల సర్వీసు కండిషన్స్ రోడ్డు ట్రాన్స్పర్ కార్పొరేషన్ కాంట్రాక్టు రెగ్యులేషన్ క్రింద పరిగణిస్తూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఆర్టీసీ సంస్థ ను ఉద్యోగులను త్రిశంకు స్వర్గం లో పడ వేశారని సత్తిబాబు పేర్కొన్నారు. ఆర్టీసీ ఉద్యోగులకు వేతనాలు ప్రభుత్వం చెల్లించే విధంగా ఆదాయం ప్రభుత్వ ఖజానాకు జమ చేయడం వల్ల ఎటువంటి ప్రయోజనం లేదని, అదేవిధంగా పాతగిలిన బస్సులు నడుపుతూ ప్రయాణీకులకు అసౌకర్యం డ్రైవర్ కండక్టర్ తో పాటు(గేరేజీ) మెయింటినెన్స సిబ్బంది కి తీవ్ర

వెతలను మిగిల్చిందని, పాత బస్సులు నిర్వాహణ మూలంగా కాలుష్యం ఏర్పడి ప్రజా ఆరోగ్యాని కి హానికరమైనదిగా మారుతోందని, అదేవిధంగా సంబంధిత అధికారులు స్పందించి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. అదే విధంగా జిల్లా కేంద్రం అమలాపురం పాసింజర్ రోడ్డు రవాణా ప్రభుత్వ ప్రైవేటు వాహనాల క్రమ బద్ధికరణ కొరకు గత ప్రభుత్వం రవాణా శాఖా మంత్రి హామీ ఇచ్చారు కానీ ఏమి చేయలేదని సత్తిబాబు అన్నారు. అదేవిధంగా స్థానిక శాసనసభ్యులు అయితా బత్తుల ఆనందరావు తో సంప్రదించి పోలీసు ఉన్నతాధి కారులతో ను ట్రాన్స్పర్ డిపార్ట్మెంట్ ఉన్నత అధికారులతో సంప్రదింపులు జరిపి రోడ్డు రవాణా వాహనాల క్రమబద్ధీకరణకు కృషి చేయాల్సి వచ్చిందని అప్పటి రవాణాశాఖ మంత్రి విశ్వరూప్ ఆర్టీసీ ఉద్యోగ సంఘాల కార్యాలయాల పునర్ నిర్మాణం కొరకు ఇచ్చిన హామీ కూడా అమలు చేయలేదని మన సమస్యలు పరిష్కారానికి విధి విధానాలు కొరకు ఏ ఐ టి యు ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు గా బాధ్యతలు స్వీకరించి కృషి చేస్తానని 73 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కామ్రేడ్! సత్తిబాబు ఎంప్లాయిస్ యూనియన్ కమిటీ కి రవాణా ఉద్యోగులకు కార్మికులకు తెలిపారు.

ఈ కార్యక్రమంలో

సుందరనీడి వెంకట గణేష్

ఎంప్లాయిస్ యూనియన్ డిపో


కార్యదర్శి., మన్యం, ఆది, కే ప్రసాద్ తో పాటు అధిక సంఖ్యలో కార్మికులు తదితరులు పాల్గొన్నారు



**గండేపల్లి, పెన్ పవర్, జూలై 11 :** గండేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ప్రపంచ జనాభా దినోత్సవం పురస్కరించుకుని వైద్యాధికారి డాక్టర్ కె.వి.నరేష్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ నరేష్ మాట్లాడుతూ ఈ సంవత్సరం "తల్లి మరియు బిడ్డ శ్రేయస్సు కోసం సరైన సమయంలో గర్భధారణ మరియు బిడ్డకు బిడ్డకు మధ్య అంతరం "అనే థీమ్ మరియు "కుటుంబ ప్రణాళిక అనేది అభివృద్ధి చెందిన భారత దేశానికి కొత్త గుర్తింపు మరియు దంపతులకు గర్వకారణం "అనే నినాదాలతో కార్యక్రమం చేయడం జరిగిందన్నారు. తల్లి మరియు బిడ్డ ఆరోగ్యంగా ఉండాలని, చైల్డ్ మ్యారేజ్ లు చేయవద్దని, తాత్కాలిక మరియు శాశ్వత కుటుంబ నియంత్రణ పద్ధతులు పాటించాలని, తల్లి దండ్రులు బిడ్డ కు బిడ్డకు మధ్య కనీసం 3 సంవత్సరాలు ఎడం పాటించాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పి హెచ్ సి వైద్యాధికారి డాక్టర్ బి.సురేంద్ర, హెల్త్ సూపర్వైజర్లు రూతమ్మ, చెల్లారావు, ఈశ్వరమ్మ, హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు, ల్యాబ్ టెక్నీషియన్ మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థి దశ నుంచే పోటీలలో మెలకువలను నేర్పించాలి.





ఎమ్మెల్యే నల్లమిల్లి..

**అనపర్తి,పెన్ పవర్,జూలై 11.**విద్యార్థి దశ నుంచి పోటీలలో మెలకువలు నేర్పించి వారి ప్రతిభకు పదును పెట్టేందుకు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు కృషి చేయాలని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు.

అనపర్తి మండలం అనపర్తి ఎస్ఎన్ఆర్ కళ్యాణ మండపంలో కీర్తిశేషులు నల్లమిల్లి కృష్ణారెడ్డి జ్ఞాపకార్థం నెస్కో స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి చదరంగం పోటీలకు ఆయన ముఖ్య అతిథిగా ఇచ్చేశారు . తూర్పుగోదావరి జిల్లా నలుమూలల నుండి 285 మంది అండర్ 10 అండర్ 15 కేటగిరీలలో పోటీపడ్డారు. ఈ పోటీలను అనపర్తి ప్రముఖ నేత్ర వైద్య నిపుణులు డాక్టర్ తేతలి సత్యనారాయణ రెడ్డి ప్రారంభించారు. స్థానిక ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డిని గజమాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఈ పోటీలలో పాల్గొన్న రాజమండ్రి ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థి వి.విశ్వంత్ ని గోల్డ్ మెడలుతో సత్కరించారు. మరియు విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నెస్కో స్వచ్ఛంద సేవ సంస్థ చైర్మన్ నల్లమిల్లి శ్రీనివాసరెడ్డి, తేతల నారాయణరెడ్డి, పులగం తిరుమలరెడ్డి, నల్లమిల్లి శ్రీహరి నారాయణరెడ్డి, దాసరి నాగమణి టీచర్, చిట్టిబాబు మరియు ఎన్డీఏ కూటమి నాయకులు తమలంపూడి సుధాకర్ రెడ్డి, శిరసపల్లి నాగేశ్వరరావు, ఓగిరెడ్డి రాధా, మామిడి శెట్టి శ్రీను, బాసి, షేక్ దరియా సాహెబ్, అన్నవరం, నల్లమిల్లి సుబ్బారెడ్డి, దత్తుడు శ్రీను ,వైజాగ్ శ్రీను, ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎంప్లాయిస్ యూనియన్ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా.



**ఏలేశ్వరం, పెన్ పవర్, జూలై 11:**ఎంప్లాయిస్ యూనియన్ 73వ ఆవిర్భావం దినోత్సవ వేడుకలను యూనియన్ కార్యాలయం వద్ద కార్యదర్శి యుబిఎం కుమార్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు.తొలిత సీనియర్ కామ్రేడ్ యూనియన్ సభ్యులు ఎస్ వి వి ఎస్ ఎన్ రాజు యూనియన్ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా డిపో కార్యదర్శి యు వి ఎం కుమార్ మాట్లాడుతూ చరిత్ర గల సంఘానికి మేమంతా వారసులని అనేక సంక్షేమ పథకాలు యూనియన్ నాయకులు చేసిన పోరాటాల వల్లనే అమలు జరుగుతున్నాయి అన్నారు.1951 సంవత్సరంలో ఎంప్లాయిస్ యూనియన్ స్థాపించబడిందని మొదటి అధ్యక్షులుగా సయ్యద్ ఖాషిమ్ కాలంలోనే మొదటి వేతన సవరణ ఏపీఎస్ఆర్టీసీ యూనియన్ చేపట్టిందని అప్పటివరకు 21రోజులు పనిచేస్తేనే కానీ వారాంతపు సెలవు ఉండేది కాదన్నారు. యూనియన్ పోరాట ఫలితంగా ఆరు రోజుల తర్వాత వారంతా సెలవు సాధించామన్నారు. పని గంటలు రోజుకి 9 నుండి 10 గంటల వరకు పని చేయవలసి వచ్చేది అన్నారు.కానీ 1961లో ఆమోదించబడిన ఎం టి డబ్ల్యూ యాక్ట్ ను యూనియన్ సాధించడంతో కార్మికులకు ఎనిమిది గంటల పని దినం,యూనిఫామ్,నిర్దిష్ట కాలంలో పని గంటల ముగింపు, చెప్పులు జతల అలవెన్సులు,వాషింగ్ అలవెన్సులు,వైద్య సదుపాయాలు మొదలైనవి చట్టపరంగా సాధించుకున్నామన్నారు.ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు బి నాని బాబు,గ్యారేజీ చలం, ఎన్ వి రావు,ఎం ఆర్ కృష్ణ, ఎల్ వి ఎస్ నారాయణ,టి జె పి రావు,వీరవరం శ్రీను, తిరుమలి జిఎస్,జక్కా శ్రీను, పైడియ్య,ఎల్ ఎల్ రావు,తోట గంగారం, టివిపి రెడ్డి, సిహెచ్ లోవరాజు,సిహెచ్ శ్రీను, సిహెచ్ అప్పారావు,సిహెచ్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# జగ్గంపేట హైస్కూల్ కు సీలింగ్ ఫ్యాన్లు బహుకరణ



**జగ్గంపేట, పెన్ పవర్, జూలై 11 :** జగ్గంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1992-1993 సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు కొందరు కలిసి 20 సీలింగ్ ఫ్యాన్లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు టీవీఎస్ రంగారావుకు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం రంగారావు మాట్లాడుతూ మంచి మనసుతో విద్యార్థుల తరగతి గదులకు సీలింగ్ ఫ్యాన్లు అందజేయడం చాలా సంతోషకరమని హర్షం వ్యక్తం చేశారు. పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ తాము చదువుకున్న ఈ పాఠశాలకు ఎంతో కొంత సాయం చెయ్యాలనే ఉద్దేశంతో విద్యార్థులు ఉక్కపోతకు గురవకుండా ఉండేందుకు సీలింగ్ ఫ్యాన్లు అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే నెహ్రూ



**గండేపల్లి, పెన్ పవర్, జూలై 11:** జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ గురువారం గండేపల్లి మండలంలో పలు కుటుంబాలను పరామర్శించారు. గండేపల్లి మండలం మురారి గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు గోరిజాల వెంకన్న దొర సోదరుడు గోరిజాలరాజు ఇటీవలే కరెంట్ షాక్ గురికావడంతో హాస్పటల్లో వైద్యం చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్న ఆయనను పరామర్శించి ఆరోగ్య విషయాలు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అదే గ్రామానికి చెందిన గ్రామ టిడిపి అధ్యక్షులు సుంకవిల్లి రాజు కజిన్ బ్రదర్ సుంకవిల్లి నారాయణరావు ఇటీవలే మరణించడంతో వారి కుటుంబాన్ని, గండేపల్లి గ్రామానికి చెందిన సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు కంటిపూడి రామారావు తల్లి బంగారమ్మ ఇటీవలే మరణించడంతో వారి కుటుంబాన్ని, నీలాద్రిరావుపేట గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ కార్యకర్త నక్క ఎ%శీ%కులు(సాంబశివ) ఇటీవలే మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన వెంట గండేపల్లి మండల టిడిపి అధ్యక్షులు పోతుల మోహనరావు, జెడ్ రాగంపేట సర్పంచ్ కందుల చిట్టిబాబు, మురారి ఉప సర్పంచ్ జాస్తి వసంత్, బొల్లంరెడ్డి రామకృష్ణ, వెలమాటి కాశి, సుంకవిల్లి రమేష్, ఇప్పర్ల బాబి, వెంపాటి రాజు, ఇప్పర్ల సురేష్, పైలా వెంకన్న చిటికెల కన్నబాబు, కురుకూరి వీర వెంకట చౌదరి, కురుకూరి రమేష్, తంగేళ్ల అప్పారావు, నక్క కృష్ణ, తదితరులు ఉన్నారు.

# జనాభా నియంత్రణపై అవగాహన ఉండాలి






**కాజులూరు,పెన్‌పవర్,జూలై11:**జనాభా నియంత్రణపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం కాజులూరు మండల పరిధిలోని గొల్లపాలెం శ్రీ కాకతీయ కళాశాలలో ప్రపంచ జనాభా దినోత్సవం కార్యక్రమాన్ని అలయన్స్ క్లబ్ ఆఫ్ గొల్లపాలెం లీలా కళ్యాణి సాధన క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈకార్యక్రమానికి అధ్యక్షురాలుగా సలాది పుష్పావతి వ్యవహరించారు. ముఖ్య అతిథిగా అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ మెంబర్ షిప్ చైర్మన్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వర్వరావు హాజరయ్యారు. వరల్డ్ పాపులేషన్ డే సందర్భంగా డాక్టర్ చప్పిడి మాట్లాడుతూ భారత దేశ జనాభా నియంత్రణకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని ఆయన సూచించారు. ఐక్యరాజ్య సమితి 1987వ సంవత్సరంలో ప్రపంచ జనాభా ఐదు బిలియన్లకు చేరుకున్న రోజు జూలై 11 గుర్తు చేశారు. ఈసందర్భంగా ప్రపంచవ్యాప్తంగా జనాభా పెరుగుదల, తరుగుదల విషయాల గూర్చి ప్రజల్లో చైతన్యం కలిగేందుకు ప్రపంచ జనాభా డే గా గుర్తించడం జరిగిందన్నారు. ప్రస్తుత జనాభా రోజురోజుకు పెరగడం వలన భవిష్యత్తు తరాలకు ఇబ్బందులు ఏర్పడనున్నాయన్నారు. కావున జనాభా నియంత్రణపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని ఆయన సూచించారు. ప్రధానంగా విద్యార్థుల తల్లిదండ్రులకు ఇలాంటి విషయాలు తెలియ జేయాలన్నారు. ఇలాంటి కార్యక్రమాలపై ప్రధానంగా మహిళలు అవగాహన కలిగిఉండాలని క్లబ్ అధ్యక్షురాలు పుష్పావతి వివరించారు. మహిళలకు సంబంధించి మండలంలో అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆమె వివరించారు. సమాజంలో మహిళ పాత్ర చాలా కీలకం అని ఆమె సూచించారు. అనంతరం గొల్లపాలెం ప్రధాన కూడలి అయిన కాజులూరు సెంటర్ నుంచి మార్కెట్ సెంటర్ వరకు కళాశాల విద్యార్థులు పలు నినాదాలు చేస్తూ అవగాహన ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులతో మానవహారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో నినాదాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అల్లై లక్ష్మి,వీరలక్ష్మి,సురేష్ బాబు, దొమ్మేటి రాంపండు,శ్రీ కాకతీయ కాలేజ్ కరస్పాం డెంట్ చెల్లుబోయిన రాంబాబు, ప్రిన్సిపాల్ మెరిగి గంగాధర్, దేగల సత్యనారాయణ, వి. శ్రీనివాస్ కాలేజీ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ జనాభా దినోత్సవ ర్యాలీ




**తాళ్ళపూడి, పెన్ పవర్, జులై 11:**మలకపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ అన్నపూర్ణ ఆధ్వర్యంలో ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా వైద్య సిబ్బందితో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అన్నపూర్ణ మాట్లాడుతూ బాల్య వివాహాలు వద్దని, బాల్య వివాహాల వలన ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని తెలిపారు. తల్లి, బిడ్డ ఆరోగ్యంగా ఉండాలంటే చిన్న వయస్సులో వివాహాలు జరపరాదని సూచించారు. అందుకు ప్రతి ఒక్కరు సహకరించి బాల్య వివాహాలు జరగకుండా చూడాలని కోరారు. బిడ్డకు బిడ్డకు మధ్య కనీసం 3 సంవత్సరాలు గ్యాప్ ఉండాలని, కుటుంబ నియంత్రణ పద్ధతులు పాటించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుచందన, పి.హెచ్.సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆషాడం పట్టుచీర, సారె సమర్పణ



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జులై 11:**స్థానిక 20 వార్డు సీతారాం పేటలోని శ్రీ సీతారామ లక్ష్మణ సమేత ఆంజనేయ స్వామి వారి దేవస్థానంలో దేవస్థానం కమిటీ అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు నరిసే సోమేశ్వరరావు ఆషాడం చీర, సారె సమర్పించారు. కమిటీ సభ్యులు బిజెపి నాయకులు అయినం బాలకృష్ణ , అమర శ్రీనివాస్, సూరపురెడ్డి బాబు స్థానిక మహిళా మణులు ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి వందలాదిగా మహిళలు హాజరయ్యారు. దేవస్థానం లో మహిళలందరూ భజన , పారాయణం పూజ చేశారు.

## వాహన చోదకులు తస్మాత్ జాగ్రత్త





**వై.రామవరం, పెన్ పవర్, జూలై 11 :** ప్రస్తుతం వర్షాలు కురుస్తుండడంతో రహదారుల పై పేడ ఉండడంతో తారు రోడ్డు బురద మయంగా తయారయిందని, వాహన చోదకులు తస్మాత్ జాగ్రత్తని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

మండలంలో తారు రోడ్లపై మూగజీవాలు రాత్రి సమయంలో నిద్రిస్తుంటే పేడ,మూత్రం విసర్జిస్తుంటే వీటికి తోడుగా వర్షం కురుస్తుండడం వల్ల తారు రోడ్డు బురదమయంగా మారుతుందని అంటున్నారు. ఈ రహదారులపై వాహన చోదకులు అతి వేగంగా ప్రయాణం చేస్తుంటే ప్రమాదాలు సంభవించే పరిస్థితులు ఉన్నాయని అంటున్నారు. పరిసరాల పరిశుభ్రత పాటించాలని, ప్రతి సచివాలయం సిబ్బందిని అధికారులు ఆదేశించిన కార్యరూపం దాల్చడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. పేడ తో బురదమయ్యే రహదారులు, గుంతలలో దోమలు పుట్టుకొచ్చే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ దోమల వల్ల విష జ్వరాలు ప్రబలే ప్రమాదం ఉందని అంటున్నారు.

# బీజేపీ జిల్లా అధ్యక్షులు యాళ్ళ దొరబాబు పై సొంత గ్రామం కూటమి నేతలు తీవ్ర ఆరోపణలు



**అల్లవరం,పెన్ పవర్,జులై 11:**అంబేద్కర్ కోనసీమ జిల్లా బీజేపీ అధ్యక్షుడు యాళ్ల దొరబాబుపై ఆయన సొంత గ్రామం బెండమూర్లంకకు చెందిన కూటమి నాయకులు తీవ్ర ఆరోపణలు చేశారు.

దొరబాబు బీజేపీ ముసుగులో ఉన్న వైసీపీ నేత ఆయన బీజేపీలో జిల్లా నాయకుడిగా ఉంటూ గ్రామంలో వైసీపీ గెలుపుకోసం ప్రయత్నించాడు అని అన్నారు.

బీజేపీ ముసుగు వేసుకున్న వైసీపీ వాది దొరబాబు ఇప్పుడు కూటమికి పనిచేశానని చెప్పడం పచ్చి అబద్ధం స్థానిక సంస్థల ఎన్నికల్లో పూర్తిగా దొరబాబు వైసీపీకే పనిచేశాడు అని మొన్నటి సార్వత్రిక ఎన్నికల్లో దొరబాబు విశ్వరూప్ గెలుపుకోసమే పనిచేసి ఓడలరేవు ఓఎన్జీసీలో అవినీతి డబ్బుకోసమే మొన్నటి వరకు వైసీపీ మంత్రి, ఎంపీతో కలిసి ధనార్జన చేశారు. ఎన్నికల రోజున వైసీపీ మాజీ మంత్రి విశ్వరూప్ దొరబాబు ఇంటికి ఎందుకు వచ్చారు అని ప్రశ్నిస్తున్నారు

- దొరబాబు బీజేపీ ముసుగు లో వున్న వైసిపి వాది

దొరబాబు అనుచరులంతా మండలంలో వైసీపీలో ఉన్నవారే అని మరోపక్క బీజేపీ కండువా వేసుకుని తిరుగుతున్నారు. మీరు ఏపార్టీలో ఉన్నారో అదే పార్టీలో ఉండాలి అంతేకానీ అన్ని పార్టీలు నాకే కావాలంటూ బీజేపీలో నలుగురు, జనసేనలో నలుగురు, వైసీపీలో నలుగురుని పెట్టి కేఏ పాల్ పార్టీ గనుక ఉంటే అందులోనూ నలుగురిని పెట్టేవాడు. ఈ రోజు కూటమి నేతలమని చెప్పుకు తిరుగుతన్నవారిలో కూటమి గెలుపుకోసం పనిచేసిన వారెంతమంది

దొరబాబు కార్యకర్తలను కాంట్రాక్ట్ పద్దతిన ఆయా పార్టీల్లో నడుపుతున్నాడు. గ్రామంలో మాపై గొడవలు పెట్టి ఎన్నికల్లో వైసీపీ బూత్ ఏజెంట్లగా ఉన్నవారు ఇప్పుడు బొకేలు పట్టుకుని వెళ్తున్నారు.. కాంగ్రెస్ నుంచి వైఎస్సార్, వైఎస్సార్ నుంచి సమైక్యాంధ్ర, దాని నుంచి బీజేపీలోకివచ్చిన చరిత్ర దొరబాబుది. బీజేపీ ముసుగులో వైసీపీ కోవర్టుగా పనిచేస్తున్న అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షుడు యాళ్ల దొరబాబుపై బీజేపీ అధిష్టానానికి, కూటమి పార్టీల్లోని అధిష్టానాలకు ఫిర్యాదు చేస్తాం. మా ఆరోపణల వెనుక బీజేపీలో కొందరు ఉన్నారనడంలో ఏమాత్రం వాస్తవం లేదు అని మా లక్ష్యం ఒక్కటే గ్రామాభివృద్ధి పార్టీకోసం పనిచేయకుండా పెత్తనం చేసే వ్యక్తుల చేతుల్లో మేము కీలుబొమ్మలం కాదు అని ఆరోపించారు .కార్యక్రమంలో యాళ్ళ కాసు బాబు, యాళ్ల ఈశ్వరరావు,గుర్రం రాంజీ,ఆదినారాయణ,ముత్యాల రాజు,వల్లూరి వెంకటరావు,వర్ధనపు లక్ష్మణ రావు పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# యర్రవరం సరస్వతి శిశుమందిర్ లో



అదనపు తరగతి గదులు ప్రారంభించిన మిధాని కంపెనీ డైరెక్టర్లు.



**ఏలేశ్వరం, పెన్ పవర్, జూలై11 :** మండల పరిధిలోని యర్రవరం గ్రామంలో శ్రీ సరస్వతీ శిశు మందిర్ లో నూతనంగా నిర్మించబడిన అదనపు తరగతుల భవనాలను గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న హైదరాబాదు మిధాని కంపెనీ డైరెక్టర్స్ గౌరీ శంకర్, హరికృష్ణ , భారతీయ విద్యా కేంద్రం నుండి చక్రపాణి లు ప్రారంభించారు. సరస్వతీ శిశు మందిర్ ప్రధానోపాధ్యాయులు వీర రాఘవరావు ఆధ్వర్యంలో సుమారు 25లక్షల రూపాయల వ్యయంతో నిర్మించారు. ఈ కార్యక్రమంలో యర్రవరం మాజీ సర్పంచ్ నీరుకొండ వీర వెంకట సత్యనారాయణ, సమితి గౌరవ అధ్యక్షులు చెరుకూరి వీరవెంకట సత్యనారాయణ రాజు, విద్యాపీఠం జిల్లా ఉపాధ్యక్షులు సింగిలిదేవి సత్తిరాజు, ప్రబంధకారిణి భీశెట్టి పరదేశి, తోట వీర మహేశ్వరరావు, బోశెట్టి శివ పార్వతి, గంగిరెడ్ల మణికంఠ, కూరాకుల రాజా తదితరులు పాల్గొన్నారు.

# సబ్సిడీపై నిత్యవసర సరుకులు



**పెద్దాపురం, పెన్ పవర్, జూలై 11:** పేదలకు అందుబాటులో నిత్యావసర వస్తువులు ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు జనసేన పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షుడు తుమ్మల రామస్వామి (బాబు) అన్నారు. స్థానిక రైతు బజార్ వద్ద రాయితీపై కందిపప్పు, సన్నబియ్యం విక్రయ కేంద్రాన్ని ఆయన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రాజా సూరిబాబు రాజుతో కలిసి గురువారం ప్రారంభించారు. కందిపప్పు, బియ్యం ధరలు ప్రస్తుతం మార్కెట్లో ఆకాశాన్నంటుతున్న తరుణంలో కూటమి ప్రభుత్వం పేదలకు అందుబాటులో నిత్యావసర సరుకులు రైతు బజార్ లో అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టిందన్నారు. అనంతరం కౌంటర్ ను ప్రారంభించి వినియోగదారులకు కందిపప్పు, బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నిమ్మకాయల రంగనాగ్, తూతిక రాజు, అడబాల కుమారస్వామి, కొరిపూరి రాజు, రైతు బజార్ ఎస్టేట్ ఆఫీసర్ ఎర్రంశెట్టి శివ, తదితరులు పాల్గొన్నారు.

# కౌలురైతు సి సి ఆర్ సి కార్డు తీసుకోవాలి

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జులై 11:**ప్రతి కౌలు రైతు సిసిఆర్సి కార్డు తీసుకోవాలి మండల వ్యవసాయ అధికారి ఆర్ఎస్ ప్రసాద్ సూచించారు. సిసిఆర్సి కార్డు కాల పరిమితి ఒక సంవత్సరం మాత్రమే ఉంటుందని చెప్పారు. ఈ కార్డు కోసం వీఆర్వో ను, కాని రైతు సేవా కేంద్రం ఇన్చార్జిని గాని సంప్రదించాలని ఆయన సూచించారు. ఈ కార్డుల వల్ల కౌలు దారుడు కౌలు రుణాలు తీసుకోవచ్చని తెలిపారు. అలాగే పంట నష్టం, క్రాప్ ఇన్సూరెన్స్, వ్యవసాయ యాంత్రీకరణ, రాయితీపై విత్తనాలు పొందవచ్చని తెలిపారు. అలాగే గత సంవత్సరం తీసుకున్న కౌలు కార్డులు కూడా రెన్యువల్ చేసుకోవాలని తెలిపారు. కార్డులు సర్వే నెంబర్ల పై కాకుండా ల్యాండ్ పార్సిల్ నెంబర్ లపై ఇస్తారని చెప్పారు. ఏమైనా సందేహాలుంటే మండల వ్యవసాయ అధికారిని కాని, తహశీల్దార్ ని గాని సంప్రదించాలని కోరారు.

## అతిసారం పై ప్రజలు అప్రమత్తం కావాలి

- వెలుగు ఏపీఎం అనీల్ కుమార్






**కాజులూరు,పెన్‌పవర్,జూలై11:**జిల్లాలో అతిసారం కేసులు పెరుగుతున్న నేపథ్యంలో గ్రామ గ్రామాన ప్రజలకు అవగాహన సదస్సులు నిర్వభహిస్తూ అప్రమత్తం చేయడం జరుగుతుందని కాజులూరు మండలం వెలుగు ఏపీఎం జి.అనీల్ కుమార్ అన్నారు. గురువారం గొల్లపాలెం శివాలయం ప్రాంతంలో డయేరియాపై డ్వాక్రా మహిళలకు, అంగన్‌వాడీ సిబ్బందికి ప్రత్యేక అవగాహాన సదస్సు నిర్వహించారు. ప్రస్తుతం వర్షాకాలం సీజన్ కావడంతో అతిసారం కేసులు పెరిగే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రత పాటించాలని ఆయన సూచించారు. గ్రామంలో ఎవరైనా వాంతులు, విరోచనాలతో బాధపడుతుంటే వారు తప్పని సరిగా ఆసుపత్రిలో చికిత్స తీసుకోవాలన్నారు. రక్షిత తాగునీరు కాచి,వడపోసిన నీరు త్రాగాలన్నారు. వైద్యనిపుణుల సూచనలమేరకు మందులతోపాటు, గ్రామాల్లో అంగన్వాడీ టీచర్లు,ఏఎన్ఎంలు పంపిణీ చేస్తున్న ఓఆర్ఎస్ ప్యాకెట్ల వేడినీటిలో కలుపుకుని త్రాగడం వలన డయేరియా కేసుల సంఖ్యను తగ్గించగలం అన్నారు. అనంతరం అంగన్వాడీ సిబ్బంది,డ్వాక్రా యానిమేటర్లు,మహిళలు గొల్లపాలెం పెద్ద వీధిలో డయేరియా నిర్మూలకు ర్యాలీ నిర్వహించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి,వేడివేడి భోజనం చేయాలి,కాచిన వేడినీటిలో ఓఆర్ ప్యాకెట్లు కలుపుకుని తాగాలంటూ పలు నినాదాలు చేశారు. ప్రతీ ఒక్కరు ఓ ఆర్ఎస్ , జింక్ మాత్రలు తీసుకోవాలని గొల్లపాలెం అంగన్‌వాడీ టీచర్ టి.వరలక్ష్మి సూచించారు. ఈకార్యక్రమంలో గొల్లపాలెం, చైతన్య గోదావరి బ్రాంచ్ మేనేజర్ సాయి కుమార్,గ్రామసంఘం అధ్యక్షురాలు మాదిరెడ్డి దేవి,వీవోఏ పంపన సీతారాములు,యానిమేర్లు ఇంద్రజ, శైలజ,అంగన్వడీ సిబ్బంది,డ్వాక్రా మహిళులు ,ఆర్థిక అక్షరాస్యత కేంద్ర సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## వైజ్ ఇంజినీరింగ్ కళాశాలకు అటానమస్ హెూదా






**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జులై 11:** ప్రకాశరావుపాలెంలోని వైజ్ ఇంజినీరింగ్ కాలేజ్ కి స్వయం ప్రతిపత్తి లభించిందని కళాశాల పాలకవర్గ అధ్యక్ష కార్యదర్శులు నంధ్యాల కృష్ణమూర్తి, ఆకుల త్రిమూర్తులు తెలిపారు. గురువారం వైజ్ ఇంజినీరింగ్ కళాశాలలో అటానమస్ హెూదా లభించిన సందర్భంగా పాలకవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అధ్యక్ష కార్యదర్శులు నంధ్యాల కృష్ణమూర్తి, ఆకుల త్రిమూర్తులు మాట్లాడు తూ జవహర్లాల్ నెహ్రూ టెక్నాలజీ యూనివర్సిటీ ఆధ్వర్యంలో నడుస్తున్న వెస్ట్ గోదావరి ఇనిస్టిట్యూ ట్ ఆఫ్ సైన్స్, ఇంజినీరింగ్ కళాశాలకు అటానమస్ గుర్తింపు లభించిం దన్నారు. జె.ఎన్.టి.యు. యూనివర్సిటీ అధికారుల ద్వారా గుర్తింపు లభించినట్లు తెలిపారు. నాణ్యమైన, సాంకేతిక విద్య, నూతన కోర్సులను అందించేందుకు స్వయం ప్రతిపత్తి హెూదా ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. విద్యార్థుల అవసరాలకు అనుగు ణంగా విద్యా ప్రమాణాలు, పాఠ్యాంశాలను ఏర్పరచుకోవడానికి స్వేచ్ఛ లభిస్తుందన్నారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా నలుమూలల నుంచి కళాశాలకు బస్సు సౌకర్యం ఉందన్నారు. సి.సి. కెమేరాల పర్యవేక్షణ, అత్యుత్తమమైన టెక్నాలజీతో కూడిన కంప్యూటర్ ల్యాబ్లు, అనుభవజ్ఞులైన అధ్యాపకులతో విద్య అందిస్తున్నామన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. అరవింద్ కుమార్ మాట్లాడుతూ తమ కళాశాలకు అటానమస్ హెూదా పొందడం ద్వారా యు.జి.సి. నిబంధనలకు అనుగుణంగా కొత్త కోర్సులు, ప్రోగ్రామ్లను రూపొందించుకోవడానికి అవకాశం లభిస్తుంద న్నారు. విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి పెంపొందించేందుకు, నూతన అవిష్కరణలను రూపొందించడానికి అటానమస్ హెూదా ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థులకు కావల సిన సాంకేతిక విద్యా సామాగ్రి అందుబాటులో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ఛైర్మన్ ఈతకోట భీమశంకరరావు, కోశాధికారి శానం మిహిర్ మోహన్, జాయింట్ సెక్రటరీ నామన రాంబాబు, డైరెక్టర్ జంగా బాలాజీ, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## సైకిల్ పై గౌరీపట్నం వెళ్లి మొక్కు తీర్చుకున్న కనకరత్నం



**తాళ్ళపూడి, పెన్ పవర్, జులై 11:**ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చి, కొవ్వూరు నియోజకవర్గ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ముప్పిడి వెంకటేశ్వరరావు విజయం సాధిస్తే గౌరీపట్నం మేరీమాత దేవాలయంకు సైకిల్ పై వస్తానని మొక్కుకున్నట్లు పెద్దేవం టీడీపీ నాయకులు తిగిరిపల్లి కనకరత్నం తెలిపారు. కూటమి భారీ మెజారిటీతో గెలుపొందిన సందర్భంలో గురువారం పెద్దేవం నుండి గౌరీపట్నం మేరీమాత దేవాలయం వరకు సైకిల్ తొక్కుకుని వెళ్లి కుటుంబ సభ్యులతో కలిసి మొక్కు తీర్చుకోవడం జరిగిందని ఆయన తెలియజేశారు. పార్టీ కోసం కోసం మొక్కు తీర్చుకోవటంపై కొవ్వూరు నియోజకవర్గ పార్టీ పెద్దల నుండి ప్రశంసలు అందుకోవడం జరిగిందని కనకరత్నం అన్నారు.

# టోలిన్ లిక్విడ్ ట్యాంకర్ బోల్తా



**పెద్దాపురం, పెన్ పవర్, జూలై 11,** అత్యంత ప్రమాదకరమైన టోలిన్ లిక్విడ్ తో వెళుతున్న ట్యాంకర్ బోల్తా కొట్టిన సంఘటన పెద్దాపురం ఏడీబీ రహదారిలో గురువారం తెల్లవారుజామున జరిగింది. కాకినాడ నుంచి హైదరాబాద్ కు వెళుతున్న ట్యాంకర్ రోడ్డు పక్కన ఉన్న హైటెన్షన్ విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టడంతో ఈ ప్రమాదం సంభవించింది. సమాచారం అందుకున్న పోలీస్, అగ్నిమాపక శాఖ సిబ్బంది ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా ప్రమాదం సంభవించకుండా చర్యలు చేపట్టారు. ప్రమాదం పొంచి ఉందని గ్రహించి అప్రమత్తమైన అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలం వద్ద మూడు అగ్నిమాపక శకటాలను సిద్ధం చేశారు. జనసంచారం లేని ప్రదేశం కావడంతో పెనుప్రమాదం తప్పింది. అప్పటికే ట్యాంకర్ లో ఉన్న 11 టన్నుల లిక్విడ్ టోలిన్ గాల్లో కలిసిపోయిందని అధికారులు తెలిపారు. ట్యాంకర్ లో ఉన్న మిగిలిన లిక్కడ్ ను ఎయిర్ ప్రెషర్ ద్వారా మరో ట్యాంకర్ లోకి డంప్ చేశారు. సంఘటన జరిగిన రహదారిలో పోలీసులు ఎటువంటి వాహనాలను అనుమతించలేదు. ఏడీఎఫ్ఏ ఎం. శ్రీహరి జగన్నాథ్ ఎస్ఐ వెలుగుల పరేష్ సంఘటనా స్థలం వద్ద ఉండి ఎలాంటి ఇబ్బందుల తలెత్తకుండా ప్రత్యేక చర్యలు చేపట్టారు.

## కుటుంబ నియంత్రణ విధానాలను పాటించాలి.




**ఆలమూరు,పెన్ పవర్, జూలై 11:**జనాభా పెరుగుదలతో ప్రపంచవ్యాప్తంగా అనేక సమస్యలు ఎదురవుతున్నాయని, కుటుంబ నియంత్రణ విధానాలను పాటించడం ద్వారా జనాభా పెరుగుదలను నియంత్రించవచ్చని పెదపళ్ల పీహెచ్సీ వైద్యులు డా. భవానీ శంకర్, డా. సాయి కిశోర్ లు అన్నారు. ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా గురువారం పెదపళ్ల పీ హెచ్ సీ వద్ద అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.నూతన దంపతులు బిడ్డ, బిడ్డకు మధ్య ఎడం పాటించడం ద్వారా తల్లి, బిడ్డల ఆరోగ్యం పదిలంగా ఉంటుందని తెలిపారు.హెల్త్ ఎడ్యుకేటర్ రాజా అక్కులు, సీహెచ్ఓ రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# చెయ్యి చెయ్యి కలిపారు కాలనీని అభివృద్ధి చేసుకున్నారు.



**ఆలమూరు, పెన్ పవర్, జూలై 11:**ఎవరో వస్తారు ఏదో చేస్తారు అని ఎదురు చూడకుండా చేయి చేయి కలిపి ఒకటై తమ కాలనీని అభివృద్ధి చేసుకొని అధికారులకు, ప్రజాప్రతినిధులకు సవాల్ విసిరారు. వివరాల్లోకి వెళితే కొత్తపేట నియోజకవర్గం ఆలమూరు మండలం మడికి శివారు మల్లావానితోట శ్రీరామ కాలనీలో సుమారు వంద గృహాలు ఉండగా 500 మంది జనాభా నివసిస్తున్నారు. ఈ కాలనీ ఏర్పడి దాదాపు 30 ఏళ్లు గడుస్తున్నా సర్కారీ వారి దృష్టిలో ఈ కాలనీ ఎప్పుడు శివారే... ఇప్పటివరకు ఒక్క డ్రైన్ గాని సిసి రోడ్డు గాని వేసిన దాఖలాలు లేవు. ఈ కాలనీలో అంతా బీసీలే అధికం. రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కలు మొలిసి కనీసం వర్షపు నీరు బయటకు పోయేందుకు కూడా వీలు లేకపోవడంతో కాలనీలోని యువకులు అంతా ఒక్కటై వారే స్వచ్ఛందంగా కాలనీలో విరాళాలు సేకరించి జెసిబి సహాయంతో రోడ్లను శుభ్రం చేసుకున్నారు. కాలనీ ప్రజల ఆరోగ్యం కోరకు పంచాయితీ నిధులు కోసం ఎదురు చూడకుండా తామే వీధులను శుభ్ర పరుచుకుని గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలని ఊకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చే ప్రజా ప్రతినిధులకు వీరు ఆదర్శంగా నిలిచారు.

# బీసీ కాలనీలో త్రాగునీటి బోర్ ప్రారంభించిన జే.కే.సి.టి




**చింతూరు, పెన్ పవర్, జులై 11:**మండల కేంద్రంలోని బీసీ కాలనీ లో త్రాగునీటి ఎద్దడికై కాలనీవాసులు బోర్ కావాలని జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ (జెకె సిటీ)ని సంప్రదించగా ట్రస్ట్ చైర్మన్ జమాల్ ఖాన్ వెంటనే స్పందించి రిగ్గు తెప్పించి 70 వేల రూపాయల స్వయంతో హ్యాండ్బోరును ఏర్పాటు చేశారు. బిసి కాలనీవాసులు పంచాయతీ కులాయి నీరు రాక చేతిపంపు కూడా లేకపోవడంతో వేసవిలో మంచినీటి సమస్యను ఎదుర్కొన్నారని తమకు హ్యాండిల్ బోర్ వేసి సమస్యను తక్షణమే పరిష్కరించినందుకు జమాల్ ఖాన్ ధన్యవాదాలు తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు దాహార్తిని తీర్చి అవకాశం మనకు వచ్చినందుకు చాలా సంతోషంగా ఉందని ఇటువంటి సేవా కార్యక్రమాలు చేసేందుకు తాను ఎప్పుడు ముందు ఉంటానని వరదల కాలంలో అతివృష్టి అనావృష్టి కాలంలో కూడా నాకు చేతనైన సాయం ప్రజలకు చేస్తూనే ఉంటానని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జై కేసి ట్రస్ట్ సభ్యులు షాజహాన్, రియాజ్, నటరాజ్, కాలనీవాసులు వడారి రాము, పి. సాయిబాబు, ఎర్రం నాగమణి, ముక్కెర సుబ్బాయమ్మ, రమణమ్మ ఏమ్బడి కశింబి, పచ్చిక రమణ తదితరులు పాల్గొన్నారు.

# నేల కూలిన ఇంటికి జమాల్ ఖాన్ నిర్మాణ సామగ్రి వితరణ.




**చింతూరు, పెన్ పవర్, జులై 11:**రామవరం గ్రామానికి చెందిన కూర లక్ష్మయ్య అనే ఆసామి ఇల్లు గత వారం గాలి దుమారానికి గురై కుప్ప కూలిపోయింది. అదృష్టవశాత్తు లక్ష్మయ్య కుటుంబీకులకు ఎవరికి ప్రాణాపాయం కలగకపోవడంతో ప్రాణాలతో బయటపడ్డారు. ఈ విషయాన్ని స్థానికులు ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్ కి సమాచారం ఇవ్వడంతో బుధవారం రామవరం చేరుకొని కూర లక్ష్మయ్య బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం ఇంటి నిర్మాణానికి కావలసిన సామాగ్రిని సిమెంట్ రేకులు. ఇనుప పైపులను అందజేస్తామని చెప్పి హామీ ఇచ్చి 24 గంటల ముగియక ముందే గురువారం 16 వేల రూపాయల విలువ గల సిమెంట్ రేకులు ఇనుప పైపులను జెకె సిటీ ట్రస్ట్ ద్వారా గ్రామ పెద్దల సమక్షంలో బాధ్యతలు అందజేశారు. కుటుంబ అవసరాల నిమిత్తం నిత్యవసర వస్తువులైన బియ్యం ఉప్పు పప్పు లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టకాలంలో సాటి మనిషిని బాధల్లో పాలుపంచుకోవాలని ఇది కనీస మానవ ధర్మమని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమ లో గ్రామ పెద్దలు గొర్రె కృష్ణయ్య. మాజీ జడ్పిటిసి ముత్యాల రామారావు, సర్పరాజ్, రాజ్ కూర పెదనాగేశ్వరరావు, గొర్రె రాముడు, పూజ బోయిన సురేష్, గొర్రె వెంకటేశ్వర్లు, కోట్ల బాలయ్య, జెకె సిటీ ట్రస్ట్ సభ్యులు ఎస్. కె. షాజహాన్, రియాజ్, ఇంతియాజ్, నటరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## సంతాల్ తిరుగుబాటు స్ఫూర్తిగా ఆదివాసి హక్కులకై పోరాడాలి - ఏఐకేఎంఎస్






**వై రామవరం, పెన్ పవర్, జూలై 11 :** సంతాల్ తిరుగుబాటును స్ఫూర్తిగా తీసుకొని ఆదివాసి హక్కులకై పోరాడాలని ఏఐకేఎం రాష్ట్ర కార్యదర్శి దుర్గాప్రసాద్ అన్నారు.

మండలంలోని గుమ్మరిపాలెం గ్రామంలో గురువారం అఖిల భారత రైతు కూలీ సంఘం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సంతాల్ ఆదివాసి తిరుగుబాటును స్మరించుకుంటూ గ్రామసభ జరిగిందని తెలిపారు.బ్రిటీష్ వలస పాలకులకు వ్యతిరేకంగా 1855 జూన్ నెలలో సంతాలు తిరుగుబాటు జరిగిందని, ఈ పోరాటాన్ని ఆదివాసి ప్రజలు స్ఫూర్తిగా తీసుకొని ఆదివాసి హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. మన పాలకులు ఫారెస్ట్ ఏరియాలో ఉన్న ఖనిజ సంపదలను సామ్రాజ్యవాద కంపెనీలకు అప్పచెప్పడానికి గిరిజనులను అడవుల నుండి ఖాళీ చేయించడానికి ముమ్మర ప్రయత్నాలు సాగుతున్నాయి అని అన్నారు. విప్లవ పార్టీలను ప్రభుత్వం అణచివేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జే. సత్తిబాబు, పి వెంకట నాయుడు,జిల్లా నాయకులు మండల సోమన్న, పాపన్న, సంఘం నాయకులు బిల్లా రామయ్యమ్మ,చంద్రుకాసులమ్మ, ఉయ్యాల చిన్న ఎర్రయ్య, పెద్ద ఎర్రయ్య, కురుసం అమ్మాజీ తదితరులు పాల్గొన్నారన్నారు.

# బాలల చట్టాలపై అవగాహన సదస్సు

**కాజులూరు,పెన్పవర్,జూలై11:**మండల పరిధిలోని దుగ్గుదూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో సీడీపీవో మాధవి ప్రధానమంత్రి మాతృత్వ వందన యోజన కార్యక్రమంలో భాగంగా మహిళలు,బాలల చట్టాలపై గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పీహెచ్సీ మెడికల్ అఫీసర్ డాక్టర్ యలమంచిలి సుప్రియ హాజరై మహిళలకు,బాలికలకు సంబంధించి పీసీ పీఎన్డీటీ యాక్ట్ కు సంబంధించి బాల్యవివాహాలు,బాలలపై లైంగిక వేధింపులు, బాలల అక్రమ రవాణనిర్మూలన,బాలల బిక్షాటన తదితర అంశాలపై ఆమె అవహన కల్పించారు.అనంతరం ఐసీడీఎస్ సూపర్వైజర్స్ పి.కనక రత్నం,ఎస్.బి.మాణిక్యాంబ సంయుక్త ఆధ్వర్యంలో దుగ్గదుర్రు గ్రామంలో మహిళలతో ర్యాలీ నిర్వహించారు.ఈకార్యక్రమంలో



పీహెచ్ఎన్ మాణిక్యాంబ, ఆరోగ్యసిబ్బంది, ఏఎన్ఎంలు, అంగన్వాడీ టీచర్లు, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలో అభివృద్ధికి తొలి మెట్టు ఉచిత ఇసుక విధానం



- **సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు**
- **సీఎం చిత్రపటానికి పాలాభాలాభిషేకం చేసిన భవన నిర్మాణ కార్మికులు**

**కాకినాడ.పెన్ పవర్ జులై 11 :**ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు అమలు చేస్తున్న ఉచిత ఇసుక విధానంతో రాష్ట్ర అభివృద్ధికి తొలిమెట్టని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు.ఉచిత ఇసుక విధానంపై గురువారం గ్లాస్ హౌస్ సెంటర్ నందు భవన నిర్మాణ కార్మికులు ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ భవన నిర్మాణ మరియు సంబంధిత రంగాల్లో గత వైసిపి ప్రభుత్వ%శీ% జగన్ యొక్క స్వలాభం కోసం సిమెంటు మరియు ఇసుక ధరలు విపరీతంగా పెంచడం వల్ల నిర్మాణరంగం కుదేలైందని, గత ఐదు సంవత్సరాలుగా అభివృద్ధికి నోచుకోలేదని, నేడు ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టగానే ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేసిందని, పేద బడుగు బలహీన వర్గాలు దిగువ మధ్యతరగతి మరియు మధ్యతరగతి వారి సొంత ఇంటి కల నెరవేర్చాలని ఆశయంతో ఇసుక ఉచితంగా అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టి.ఎన్.టి. యు.సి. జిల్లా అధ్యక్షులు గదుల సాయిబాబా, మల్లాడి గంగాధరం, గ్రంధి బాబ్జి, బచ్చు శేఖర్, దంగేటి సతీష్, చింతలపూడి రవి, అమలకంటి బలరాం, నెల్లి రమణ, రెడ్డనం సత్తిబాబు, మరియు భవన నిర్మాణ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదిత్య డిగ్రీ కళాశాలలో ప్రపంచ జనాభా దినోత్సవం

**కాకినాడ.పెన్ పవర్ జులై 11** :స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ప్రపంచ జనాభా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ , పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు.



ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా వక్తృత్వ పోటీలు ఆదిత్య డిగ్రీ కళాశాలలో జరిగాయి. ఈ సందర్భంగా డాక్టర్ నాయుడు మాట్లాడుతూ మానవ వనరుల అభివృద్ధి ఆరోగ్యకరంగా ఉన్నప్పుడే దేశం మరింత అభివృద్ధి చెందుతుందని,మానవ వనరుల వినియోగం సరైన రీతిలో ఉన్నప్పుడు దేశం ఆర్థికంగా బలపడుతుందని తెలిపారు. పెరిగిన జనాభాను, జనాభాలో అత్యధిక శాతం ఉన్న యువతను దేశ అభివృద్ధి వనరులుగా మలచుకోవాలని అన్నారు.

ఈ సందర్భంగా వక్తృత్వ పోటీలలో బి.సందీప్, వి . హిమబిందు, ఎమ్ శ్రీ కళ్యాణ్ మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. విజేతలకు డాక్టర్ నాయుడు ప్రశంసా పత్రాలు మరియు జ్ఞాపికలను అందించారు.

ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ , ఇంచార్జ్ మూర్తి, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారులు
టి తేజేశ్వరరావు, ఎల్ దివాకర రావు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## ట్రిపుల్ ఐటీకి విద్యార్థులు ఎంపిక



పి హరిణి | కే దివ్య శ్రీ శాంతి | వి మీనాక్షి

**పెద్దాపురం / సామర్లకోట, పెన్ పవర్, జూలై 11:** ప్రతిష్టాత్మకమైన ట్రిపుల్ ఐటికి తమ పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు ఎంపికైనట్లు పిఎంశ్రీ అయోధ్యరామపురం మున్సిపల్ హైస్కూల్ హెచ్ఎం తోటకూర సాయిరామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక విలేఖరులతో ఆయన మాట్లాడుతూ ట్రిపుల్ ఐటి ఫలితాల్లో పుప్పాల హరిణి, కొలబండి దివ్య శ్రీశాంతి శ్రీకాకుళం ట్రిపుల్ ఐటికి, వానపల్లి మీనాక్షి ఒంగోల్ ట్రిపుల్ ఐటికి ఎంపికయ్యారని తెలిపారు. తమ పాఠశాల నుంచి ముగ్గురు విద్యార్థులు ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. తమ పాఠశాల పిఎంశ్రీ పాఠశాలగాను, సిబిఎస్ఇ పాఠశాలగా ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ జె. రామారావు, డివైఇఓ కె. వెంకటేశ్వరరావు, ఎంఈఓలు వై.వి. శివరామకృష్ణయ్య, పి పుల్లయ్య, వార్డ్ కౌన్సిలర్ బలుసు శ్రీనివాసు, పేరెంట్స్ కమిటీ చైర్మన్ చందలాడ శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు జి గోవిందు, కె.వి.వి. సత్యనారాయణ, తదితరులు అభినందించారు.

## గర్భస్థ శిశువు ఆరోగ్యవంతంగా ఉండడానికి తల్లి ప్రత్యేకత శ్రద్ధ తీసుకోవాలి.





**ఏలేశ్వరం, పెన్ పవర్, జూలై 11:** గర్భస్థ శిశువు ఆరోగ్యవంతంగా ఉండడానికి తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ప్రత్తిపాడు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ ఆర్ వి ఎస్ లక్ష్మి అన్నారు. ప్రధానమంత్రి మాతృమూర్తికి వందనం కార్యక్రమంలో భాగంగా ఏలేశ్వరం, భద్రవరం, లింగంపర్తి, జే అన్నవరం గ్రామాల్లో గురువారం పలు కార్యక్రమాలు చేపట్టారు. స్థానిక యుపీహెచ్సీ వైద్య సిబ్బంది, అంగన్వాడీల ఆధ్వర్యంలో పురవీధుల గుండా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ లక్ష్మీ మాట్లాడుతూ మహిళలు , బాలల చట్టాలపై జూన్ 21 నుండి అక్టోబర్ 4 వరకు వంద రోజులపాటు ప్రధానమంత్రి మాతృ వందన యోజన పథకం (పిఎంఎంవివై)లో భాగంగా నాలుగో వారం అవగాహన సదస్సులు నిర్వహించారు. దీనిలో భాగంగా మహిళల చట్టాలపై, బాలల చట్టాలపై అవగాహన కల్పించారు. అలాగే గర్భస్థ సమయంలో లింగ నిర్ధారణ చేయటం చట్టరీత్యా నేరమని అన్నారు. నిషేధచట్టం, ఇతర అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూపిహెచ్సి హెచ్వీ ఎస్.విజయలక్ష్మి, ఐసిడిఎస్ సూపర్వైజర్ జి.మంగారత్నం, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, అంగన్వాడి టీచర్లు, గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**జగ్గంపేట, పెన్ పవర్, జూలై 11 :** జగ్గంపేట 11కెవి ఇండస్ట్రియల్ ఫీడర్ పరిధిలో గల బాలాజీ నగర్, టవర్ కాలనీ, గుర్రప్పాలెం, గొల్లలగుంట మరియు మర్రిపాక గ్రామాల్లో విద్యుత్ సరఫరా శుక్రవారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ జగ్గంపేట ఏఈ కె.రత్నాలరావు తెలిపారు. ఎలక్ట్రికల్ లైన్లు మరమ్మతులు మరియు చెట్లు నరికివేత కారణంగా విద్యుత్తు కు అంతరాయం కలుగుతుందని వివరించారు. విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

# జగన్నాధపురం ప్రాంతానికి ప్రత్యేక నీటి ప్రాజెక్టు

- ప్రతిపాదనలు సిద్ధం చేయండి
- సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు సూచన
- కమిషనర్ తో కలిసి అరట్లకట్ట సందర్శన



**కాకినాడ. పెన్ పవర్ జులై 11 :** కాకినాడ జగన్నాధపురం ప్రాంత ప్రజలకు సమృద్ధిగా మంచినీరు అందించేందుకు ప్రత్యేక ప్రాజెక్ట్ కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సిటీ శాసనసభ్యులు వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు) అధికారులను కోరారు. గురువారం ఆయన కమిషనర్ జే.వెంకటరావు, ఇంజనీరింగ్, వాటర్ వర్క్స్ అధికారులతో కలిసి అరట్లకట్ట జలాశయాన్ని సందర్శించారు. అక్కడి నుంచి జగన్నాధపురం ప్రాంతానికి నేరుగా మంచినీటిని అందించేందుకు ఉన్న అవకాశాలు,ప్రతిపాదనలపై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వనమాడి మాట్లాడుతూ నేరుగా అరట్లకట్ట నుంచి మంచినీటి సరఫరా జరిగితే జగన్నాధపురం ప్రాంత ప్రజలకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. విక్టోరియా వాటర్ వర్క్స్ నుంచి జరిగే మంచినీటి సరఫరా లోని లోపాలను అధిగమించేందుకు ఈ ప్రాజెక్టు ఎంతో ఉపకరిస్తుందన్నారు. త్వరలోనే అందుకు సంబంధించిన ప్రతిపాదనలను సిద్ధం చేయాలని ఆయన కమిషనర్ కు సూచించారు.నగరపాలక సంస్థ కమిషనర్ జే.వెంకటరావు మాట్లాడుతూ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు సూచన మేరకు త్వరలోనే ప్రతిపాదనలు సిద్ధం చేస్తామన్నారు.మహాలక్ష్మి నగర్ ప్రాంతంలో ఫిల్టరేషన్ ప్లాంట్ నిర్మించే ఉందని వివరించారు. జగన్నాధపురం ప్రాంతంలో ఉన్న 6 రిజర్వాయర్ల ద్వారా ప్రజలకు మెరుగైన, స్వచ్ఛమైన నీటిని అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో వీరి వెంట కాకినాడ నగరపాలక సంస్థ సూపరింటెండెంట్ ఇంజనీర్ పి.సత్యకుమారి స్మార్ట్ సిటీ ఎస్ఈ వెంకటరావు, టిడిపి నగర అధ్యక్షుడు మల్లిపూడి వీరు తదితరులు ఉన్నారు.

**నిల్వ నీటిని తొలగించండి**

వర్షపు నీరు నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు తొలగించుకోవాలని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు) ప్రజలకు సూచించారు. గురువారం ఆయన కమిషనర్ జే వెంకటరావు ఇతర అధికారులతో కలిసి మహాలక్ష్మి నగర్ ప్రాంతాన్ని సందర్శించారు. అక్కడ కుండీల్లో నిలవ నీరు ఉండడాన్ని గుర్తించారు. ఇలాంటి నీటిని ఎప్పటికప్పుడు తొలగించుకోకపోతే దోమలు వృద్ధి చెంది డెంగీ వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉంటుందని ప్రజలను హెచ్చరించారు.

# ఆరోగ్యాంధ్రప్రదేశ్ ప్రభుత్వ లక్ష్యం

- సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు
- సీజనల్ వ్యాధులపై అవగాహనా ర్యాలీ
- పాల్గొన్న కమిషనర్,డిఎంహెచ్ఓ




**కాకినాడ. పెన్ పవర్ జులై 11 :** రాష్ట్రాన్ని ఆరోగ్యాంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు( కొండబాబు) పేర్కొన్నారు. సీజనల్ వ్యాధులు, అతిసార, డెంగీ పై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు స్థానిక మెయిన్ రోడ్ లోని సూపర్ బజార్ నుంచి జగన్నాథపురం వరకు గురువారం ర్యాలీ నిర్వహించారు. నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో సూపర్ బజార్, మసీద్ సెంటర్, గ్లాస్ హౌస్, గోల్డ్ మార్కెట్ సెంటర్ మీదుగా జరిగిన ఈ ర్యాలీని ఎమ్మెల్యే వనమాడి కొండబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు వనమాడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత తోనే అనేక వ్యాధులను నియంత్రించవచ్చునన్నారు. నగరపాలక సంస్థ ద్వారా మెరుగైన పారిశుధ్య నిర్వహణ చేస్తున్నప్పటికీ ప్రజలు కూడా చైతన్యవంతులై తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.కొబ్బరి బొండాల వ్యర్థాలు, వర్షపు నీరు, నిలువ నీరు వల్ల కూడా దోమలు వృద్ధి చెంది అనేక వ్యాధులకు కారణమవుతాయన్నారు. అందువల్ల ప్రజలు తమ నివాసాల వద్ద చెత్తను, నిల్వ నీటిని ఉండకుండా ఎప్పటికప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా వైద్యుల సూచనలను పాటిస్తూ... కాచి చల్లార్చిన నీటిని త్రాగడం, వేడిగా ఉండే ఆహారాన్ని భుజించడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఒకప్పుడు తమ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దోమలపై దండయాత్ర కార్యక్రమాన్ని కాకినాడ నుంచే శ్రీకారం చుట్టారని... ఆ సమయంలోనే ప్రజల్లో ఎంతో అవగాహన వచ్చిందని వనమాడి పేర్కొన్నారు. నగరాన్ని దోమల రహిత కాకినాడగా తీర్చిదిద్దడంలో నగరపాలక సంస్థ అధికారులతో పాటు ప్రజలు, డ్వాక్రా సంఘాలు, అంగన్వాడీలు, ఇతర ఉద్యోగులు సమిష్టిగా పనిచేయాలని ఆయన కోరారు.కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ జే.వెంకటరావు మాట్లాడుతూ తగిన జాగ్రత్తలు పాటిస్తే అతిసార, డెంగీ వంటి వ్యాధులు దరిచేరవన్నారు. ప్రజల్లో చైతన్య వంతులై పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం,ఆరోగ్య జాగ్రత్తలు పాటించడం ఎంతో ముఖ్యమన్నారు. అతిసార, సీజనల్ వ్యాధుల ప్రభావం కనిపిస్తే నగరపాలక సంస్థ టోల్ ఫ్రీ నెంబర్ 1800 4255 990 ను సంప్రదించవచ్చునని, ఈ నెంబర్ నిరంతరం 24 గంటలూ పనిచేస్తుందని చెప్పారు. తమకు సమాచారం అందిస్తే వెంటనే ప్రజలకు అవసరమైన వైద్య సేవలు అందిస్తామన్నారు. ర్యాలీలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి నాగేశ్వరనాయక్, నగరపాలక సంస్థ సూపరిం టెండెంట్ ఇంజనీర్ పి. సత్యకుమారి, స్మార్ట్ సిటీ ఎస్ఈ వెంకటరావు, ఎంహెచ్ఓ డాక్టర్ పృథ్వీ చరణ్, ఈఈ మాధవి, సిటీ మిషన్ మేనేజర్ దేగల వెంకటరాజు, నగర టిడిపి అధ్యక్షుడు మల్లిపూడి వీరు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, ఆర్ పి లు, సిఓ లు ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు, అంగన్వాడీలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## త్రిబుల్ ఐటిలో గురుకుల విద్యార్థులు







**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జులై 11:** పెదతాడేపల్లిలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల విద్యార్థులు త్రిబుల్ ఐటిలో ఇద్దరు విద్యార్థులు సీట్లు సాధించినట్లు ప్రిన్సిపాల్ బి.రాజారావు గురువారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ గురువారం ప్రకటించిన త్రిబుల్ ఐటి ఫలితాల్లో గురుకుల పాఠశాలకు చెందిన బర్రె ప్రకాష్ పదవ తరగతిలో 577 మార్కులు సాధించడంతో నూజివీడు త్రిబుల్ ఐటిలో సీటు లభించిందన్నారు. టేకు కుమార్ పదవ తరగతిలో 575 మార్కులు సాధించడంతో శ్రీకాకుళంలో త్రిబుల్ ఐటిలో సీటు లభించిందన్నారు. తమ పాఠశాల నుంచి ఉన్నత సాంకేతిక విద్యకు ఎంపిక అవడం అభినందనీయం అన్నారు. ఉపాధ్యాయుల కృషి, విద్యార్థుల పట్టుదల, తలిదండ్రుల సహకారంతో ఉన్నత ప్రమాణాలు కలిగిన సాంకేతిక కళాశాలకు విద్యార్థులు ఎంపికయ్యారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్, డిసిఓ ఎన్.భారతి, ఎంఇఓలు హనుమ, జ్యోతి, ఉపాధ్యాయులు, సిబ్బంది, తోటి విద్యార్థులు అభినందించారు.

## ఎంపి సమక్షంలో పుట్టినరోజు వేడుకలు.



**ఉప్పలగుప్తం, అమలాపురం ,పెన్ పవర్ ,స్టాఫ్ రిపోర్టర్ జూలై 11** స్థానిక మండలం పేరాయి చెరువు గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు పెయ్యల దుర్గారావు తనయుడు నాగేంద్ర 28వ జన్మదిన వేడుకలు గురువారం అమలాపురం పార్లమెంటు సభ్యుడు గంటి హరీష్ మాధురి బాలయోగి స్వగృహం వద్ద ఘనంగా నిర్వహించుకున్నారు.ఈ సందర్భంగా హరీష్ మాట్లాడుతూ నాగేంద్ర రానున్న కాలంలో మరింత ఉన్న స్థాయికి ఎదగాలని కోరారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చిక్కాల గణేష్ ఆశెట్టి ఆదిబాబు,మాజీ ఎంపీటీసీ మధుర సత్యనారాయణ,పరమట లోవరాజు,మధుర రాంబాబు, కుంచె మోహన్ ,గెద్దం మోహన్,ధోనిపాటి సత్యనారాయణ ,పరమట విజయ్ పెయ్యల దుర్గాప్రసాద్ పెయ్యల సత్యం, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం

**పెనుమంట్ర, పెన్ పవర్, జులై 11:**

పెనుమంట్ర మండలం మార్టేరు 33/11 కేవి సబ్ స్టేషబ్ పరిధిలో సత్యవరం, కొయ్యేటి పాడు, మరియు పెనుమంట్ర 33/11 కేవి సబ్ స్టేషన్ పరిధిలో జుత్తిగ, నత్తా రామేశ్వరం, మల్లిపూడి, సోమరాజు ఇల్లిందాలపర్రు, పెనుమంట్ర, గరువు, పెనుమంట్ర గ్రామములకు ఉదయం 08:00 గంటల నుండి 12:00 గంటల వరకు చెట్ల కొమ్మలు తొలగించడం,

లైన్ మెయింటనెన్స్ కొరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగునని నరసాపురం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.సురేష్ కుమార్ తెలిపారు. కావున వినియోగదారులు సహకరించవలసినదిగా కోరారు.

# ఉక్కు ప్రయివేటీకరణకు నిరసన




**తాడేపల్లిగూడెం, పెన్ పవర్,జూలై 11 :** విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ను నిరసిస్తూ సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ ఐ ల్యాండ్ వద్ద గురువారం నిరసన తెలిపారు. ఈ కార్యక్రమా నికి సిపిఎం పట్టణ కార్యదర్శి కర్రి నాగేశ్వరరావు, సిఐటియు పట్టణ కార్యదర్శి కరెడ్ల రామకృష్ణ మాట్లాడుతూ 32 మంది ప్రాణ త్యాగాలతో సాధించుకున్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ అమ్మకానికి పెట్టి మోడీ, చంద్రబాబు రాష్ట్రానికి తీరని అన్యాయం చేయాలని చూస్తున్నారని అన్నారు. కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కుశాఖ మంత్రి హెచ్ డి కుమారస్వామి, కేంద్ర ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ ఉన్నత స్థాయి సమావేశం ఆందోళన కలిగిస్తోందన్నారు.75 ఏళ్ల స్వాతంత్ర్య భారతంలో ప్రభుత్వ రంగ సంస్థలను అంబానీ, అదానీలకు కట్టబెడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.విశాఖ ఉక్కు, ఆంధ్రుల హక్కు అని, విశాఖ ఉక్కు పరిరక్షణకై నిరంతర పోరాటాలు నిర్వహించాలని వారు పిలుపునిచ్చారు. విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణ ఉద్యమం 1200 రోజులుగా జయప్రదంగా సాగుతుందని వారు అన్నారు. మోడీ ప్రజలకు అచ్చేదిన్ తీసుకువస్తానని ప్రచారం చేసి, చచ్చేదిన్ తీసుకొచ్చారని వారు అన్నారు. వందశాతం పెట్టుబడులు ఉపసం హరణ చేయాలనే బిజెపి ప్రభుత్వ విధానం ఓడిపోవడం ఖాయమని వారు అన్నారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ను కేంద్రం ఉపసంహరించు కునే వరకూ పోరాటాలు ఆగవని తేల్చి చెప్పారు. పలు దఫాలుగా వివిధ రూపాల్లో నిరసనలు తెలిపినా కేంద్రప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందన్నారు. రాష్ట్రంలో అన్ని జిల్లా ల్లోనూ స్టీల్ పరిరక్షణ పోరాటాలు ఏదో ఒక రూపంలో కొనసాగుతుం దన్నారు.దేశంలోనే సముద్రతీరంలో ఉండే ఏకైక స్టీల్ ప్లాంట్ విశాఖపట్టణం స్టీల్ ప్లాంటని తెలిపారు.సొంత గనులు లేకపోయినా ఈ ఆర్థిక సంవత్సరం తొమ్మిది నెలల్లో 700 కోట్ల నికరలాభాలను ఆర్జించిందని వారు అన్నారు. ఈ కార్యక్రమానికి జవ్వాది శ్రీను,సత్తి కోదండ రామిరెడ్డి చిటికిన రాము,నరమాల కృష్ణ, మేట్రేటి రమణ, పులిమంతుల రమణ, కుంచంగి నానాజీ, గొర్రెల సతీష్ కుమార్, పతివాడ నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా, విద్యార్థినిల రక్షణ కొరకు ప్రత్యేక నిఘా సిబ్బంది. జిల్లా ఎస్పీ ఎస్ శ్రీధర్.



**ఎస్పీ కార్యాలయం , పెన్ పవర్, స్టాఫ్ రిపోర్టర్, జులై 11** బాలికలు, స్కూల్స్ మరియు కాలేజీలకు వెళ్లి వచ్చే సమయములలో ఎవరైనా ఆకతాయిలు ఇబ్బందులకు గురి చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవడం కోసం జిల్లా ఎస్పీ ఎస్ శ్రీధర్ ఆదేశాలతో మహిళ ఎస్సై భవాని మరియు సిబ్బందితో ప్రత్యేకంగా నిఘా టీమ్ ఏర్పాటు చేయడం జరిగిందని అలాగే అమలాపురం టౌన్ పరిధిలో కాలేజీల వద్ద విద్యార్థినులను అల్లరి చేస్తున్న 9మంది ఆకతాయిలను అదుపులోకి తీసుకుని నాలుగు ద్విచక్ర వాహనాలను స్వాధీన పరుచుకున్నారని ఎస్పి తెలియజేశారు

### చింతూరు హై స్కూల్ విద్యార్థినులు

# ఒంగోలు ట్రిపుల్ ఐటీ కి ఎంపిక

**చింతూరు, పెన్ పవర్, జులై 11:** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇద్దరు విద్యార్థినులు ఒంగోలు లోని త్రిబుల్ ఐటీ కి ఎంపికయ్యారు. వి వసుంధర (తండ్రి మురుగన్) పండా ఆధిలక్ష్మీప్రియ (తండ్రి రాజులు) అనే విద్యార్థులు పదవ తరగతిలో అత్యధిక అత్యధిక మార్కులు పొందటంతో త్రిపుల్ ఐటీ కి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె బాలకృష్ణ తెలిపారు. త్రిపుల్ ఐటీ కి ఎన్నికైన విద్యార్థిని లను ఉపాధ్యాయులు సుబ్బయ్య, నగరాజు, రమేష్, భద్రయ్య, శ్రీనివాస్, రాజు, రత్తయ్య, స్వాతి, పెంటమ్మ , సుజాత విద్యార్థులను అభినందించారు.



పండా ఆదిలక్ష్మిప్రియ



వి. వసుంధర

## ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో చర్చికి 25 సిమెంట్ బస్తాలు అందజేత



**పోడూరు, పెన్ పవర్, జులై 11:** పాలకొల్లు రూరల్ గ్రామపంచాయతీ పెదగరువులో ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో చర్చి ప్లాస్టింగ్ పనులకు సంబంధించి 25 సిమెంట్ బస్తాలను సభ్యులు అందజేశారు. చర్చి నిర్వహకులు సిమెంట్ బస్తాలు ఇప్పించాలని మంత్రి నిమ్మల రామానాయుడు ను కోరగా ఆయన సానుకూలంగా స్పందించి ఫౌండేషన్ ద్వారా సమకూర్చారు. చర్చికి సిమెంట్ బస్తాలు అందజేసినందుకు మంత్రి రామానాయుడుకు నిర్వాహకులు కృతజ్ఞతలు వ్యక్తం చేశారు. ఆయన తండ్రి పేరిట ఏర్పాటు చేసిన ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆపదలో ఉన్న వారిని సైతం ఆదుకుంటున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు మండలపార్టీ ప్రెసిడెంట్ కోడి విజయభాస్కర్, పాముల రజనికుమార్, ఇంటి శ్రీరాముడు, రాయి ప్రసాద్, నెక్కంటి ఆదినారాయణ, చే ల్లబోయిన సహదేవుడు, అంది కోటి వీరభద్రం, రావూరి వెంకట అప్పారావు, పీతల శ్రీనివాస్, మేడిశెట్టి కేశవరావు, గుగ్గిలపు రామకృష్ణ, కొమ్ముల మురళీకృష్ణ, బొక్క రమాకాంత్, యాతం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఏలేశ్వరంలో మహిళలు, బాలికల చట్టాలపై అవగాహన సదస్సు.





**ఏలేశ్వరం, పెన్ పవర్, జూలై 11:** నగర పంచాయతీ పరిధిలో మహిళలు, బాలికల చట్టాలపై అవగాహన సదస్సు గురువారం నిర్వహించారు. స్థానిక పిహెచ్సి సెంటర్లో భద్రవరం సెక్టార్ సూపర్వైజర్ కె సూర్య కుమారి అధ్యక్షతన మహిళలు బాలికలు చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో సూర్యకుమారి మాట్లాడుతూ గర్భవతులకు మహిళాశక్తి లో భాగంగా100 రోజులు పాటు మండల స్థాయిలో ఐసిడిఎస్, ఆరోగ్యశాఖ, పోలీస్ శాఖ కలిసి ప్రజల జీవన ప్రమాణాలను మెరుగు పరచడానికి జూలై 8 నుండి జూలై 12 వరకు మెటర్నటీ వీక్ గా ప్రధానమంత్రి మాతృత్వ యోజన దేశవ్యాప్తంగా మహిళలకు సాధికారత కల్పించడమే దీని ఉద్దేశ్యం అన్నారు. కేంద్ర ప్రభుత్వము 2017 జనవరిలో ఈ పథకం ప్రారంభించారు అన్నారు. ఈ పథకం కింద గర్భిణీ స్త్రీలకు 5000 రూపాయలు అందజేస్తుంది .గర్భిణీ వయసు 19 సంవత్సరాలు ఉండాలి అన్నారు. వైద్య ఆరోగ్యశాఖ , పోలీస్ అధికారులు గర్భస్థ శిశువును కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని లింగ నిర్ధారణ చేయించుకోవడం చట్ట విరుద్ధమన్నారు. ఈ విషయమై గర్భవతులకు, బాలింతలకు గ్రామంలోని సభ్యులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్యశాఖ సిబ్బంది, ఐసిడిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, And Published at Flat No: F5 C/o M.Ramesh kumar,1st Floor, Prasanthi Appt,Sriram Nagar, Station Road, Bhanugudi, Kakinda, East Godavari -533003, Andhra Pradesh, Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2017/73154, e-mail:penpower9@gmail.com

# ద్విచక్రవాహనదారులు హెల్మెట్ ధరించి వాహనాలను నడపాలి

- పలమనేరు సీనియర్ సివిల్ కోర్టు జడ్జి శ్రీనివాసరావు స్పష్టం




**పలమనేరు జూలై 11,(పెన్ పవర్):** ద్విచక్రవాహనాలను నడిపే ప్రతిఒక్కరూ హెల్మెట్లు ధరించి వాహనాలను నడపాలని పలమనేరు సీనియర్ సివిల్ కోర్టు జడ్జ్ పగడాల శ్రీనివాసరావు స్పష్టం చేశారు. ఈ మేరకు పలమనేరు బార్ అసోసియేషన్ సీనియర్ న్యాయవాదులు పరమశివప్ప,లక్ష్మీపతి, ఎల్.భాస్కర్,కృష్ణమూర్తి లతోపాటు మరికొందరు న్యాయవాదులు కలసి బసవన్నకట్టవీధి నుండి న్యాయవిజ్ఞాన సదస్సులో భాగంగా ర్యాలీలు చేపట్టి హెల్మెట్లు ధరించడంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ..ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు హెల్మెట్లను ధరించాలన్నారు. నిత్యం రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్న నేపథ్యంలో ఎంతోమంది హెల్మెట్లు ధరించకపోవడంతో తలకు గాయాలై మృత్యువాత పడ్డ సంఘటనలు ఎన్నో చోటు చేసుకున్నా యన్నారు. దీంతో ఆ కుటుంబంలోని పెద్ద రోడ్డు ప్రమాదంలో మృతిచెందితే ఆకుటుంబం మొత్తం నడివీధిన పడే అవకాశం ఉంటుందన్నారు. అలాగే ఆర్థికంగా ఎదిగేందుకు ఎలాంటి అవకాశం ఉండదన్నారు. కావున ప్రతిఒక్కరూ దిక్రవాహనాలను నడిపేటప్పుడు ముందుగా కుటుంబ సభ్యులను గుర్తించుకొని హెల్మెట్ ధరించి నడపాలని దిచక్రవాహనదారులకు వారు హితవుపలికారు.

# సగర సేవా సంఘం ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు






**పెన్ పవర్, నంద్యాల,జులై 11:** పాములపాడు మండలంలోని కృష్ణానగర్ గ్రామంలో గురువారం నంద్యాల జిల్లా సగర సేవా సంఘం ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు డాక్టర్ ఇమ్మడి అపర్ణ మాట్లాడుతూ సగర సేవా సంఘం స్థాపించిన తొలి వారంలోనే ఈ మెడికల్ క్యాంపు నిర్వహించడం ఎంతో సంతోషకరంగా ఉందని తెలిపారు. కృష్ణానగర్ గ్రామంలో కూడా ఇదే తొలి మెడికల్ క్యాంప్ అని తెలిపారు. మెడికల్ క్యాంపుకు సహకరించిన సగర వైద్య విభాగ కార్యదర్శి ఉప్పరి వెంకటేశ్వర్లుకు, రమేష్ బాబుకు వారు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సగర కుల గ్రామ పెద్దలు వెంకటేశ్వర్లు, ఆవులయ్య, జయకృష్ణ, రమణ, తిరుపాలు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. వైద్య శిబిరంలో 100 మందికి పైగా గ్రామస్తులకు ఉచితంగా పరీక్షలను నిర్వహించి మందులను పంపిణీ చేశామని డాక్టర్లు తెలిపారు. వైద్య శిబిరాన్ని జయప్రదం చేసినందుకు ఈ సందర్భంగా వారు గ్రామస్తులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

# దత్తాత్రేయ స్వామికి విశేష పూజలు



**శ్రీశైలం, పెన్ పవర్, జులై 11 :** శ్రీశైలం మహా క్షేత్రంలో లోక కళ్యాణం కోసం దేవస్థానం వారు గురువారం ఆలయ ప్రాంగణంలోని త్రిఫల వృక్షంకింద నెలకొని ఉన్న దత్తాత్రేయ స్వామి వారికి విశేష పూజలు నిర్వహించారు. ప్రతి గురువారం ఈ కైకర్యాన్ని దేవస్థానం (సర్కారీసేవ)గా నిర్వహించబడుతుంది. ఈ పూజా కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని ముందుగా మహా గణపతి పూజ నిర్వహించిన తర్వాత దత్తాత్రేయ స్వామివారికి పంచామృత అభిషేకం విశేష పూజారికాలు నిర్వహించబడ్డాయి.

# మంత్రి సుభాష్ తనయుల పుట్టిన రోజు వేడుకలు






**-కుటుంబ సమేతంగా దుర్గమ్మ దర్శనం**
**-వికాస జాబ్ మేళా పోస్టర్ ఆవిష్కరణ**
**-తాళ్లపొలంలో పిల్లలకు పెన్ లు పంపిణీ**

**కాజులూరు,పెన్‌పవర్,జూలై11:** రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తనయులు దివిత,దీక్షితల విజయవాడలో పుట్టిన రోజు వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ముందుగా మంత్రి కుటుంబ సమేతంగా విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఆయన ముద్దుల కుమార్తెలైన దివిత,దీక్షిత చేతులమీదుగా వికాక్ జాబ్ బేళా పోస్టర్‌ను మంత్రి సుభాష్ విడుదల చేశారు. అనంతరం మంత్రి ట్విన్స్ చేత కేక్ కట్ చేయించారు. మంత్రి సుభాష్, భార్య లక్ష్మీసునీతలు పిల్లలిద్దరికీ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ జూలై 20న రామచంద్రపురంలో వివిఎస్ఎం ఇంజనీరింగ్ కళాశాలలో కాకినాడ వికాస ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతీ యువకుల కోసం మెగా జాబ్‌మేళాను నిర్వహిస్తున్నట్టు మంత్రి తెలిపారు. రామచంద్రపురం నియోజకవర్గంలోని 35 సంవత్సరాల లోపు ఉన్న నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సూచించారు. అలాగే తాళ్లపొలం గ్రామంలో మంత్రి సుభాష్ కుమార్తెల పుట్టిన రోజును పురస్కరించుకుని వనుం చంటిబాబు ఇంటిదగ్గర పెంకే సాంబశివరావు తనయుడు పెంకే శివతేజాతో భారీ కేక్ లు కట్ చేసి దివిత, దీక్షితలకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గ్రామంలోని పిల్లలకు పెన్నులు పంపిణీ చేశారు. అలాగే పార్టీ నాయకులు, కార్యకర్తలు, మంత్రి అభిమానులు దివిత,దీక్షితలకు పలు వాట్సాప్ గ్రూపులద్వారా శుభాకాంక్షలు తెలిపారు. ముచ్చుమిల్లి రోడ్డులోని అనాధాశ్రమంలోని వృద్ధులకు అరకోటి ఆనంద్ ఆధ్వర్యంలో జనసైనికులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో బుదేటి బాబి, అక్కిరెడ్డి శీను, గుబ్బల ఏసురాజు,కోట తాతబ్బాయి, పెంకే అప్పారావు, చందాల బాబి,గణపతి, సలాది పుష్ప,టీడీపీ,జనసేన ,బీజేపీ శ్రేణులు తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

# జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ పరామర్శ

**జగ్గంపేట, పెన్ పవర్, జూలై 11 :** జగ్గంపేట నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ గురువారం పలువురిని పరామర్శించారు. కిర్లంపూడి మండలం తామరాడ గ్రామానికి చెందిన ద్వారపురెడ్డి బాబ్జి ఇటీవల మరణించడంతో వారి కుటుంబాన్ని, అదే గ్రామానికి చెందిన పొన్నాడ రాముడు తల్లి మరణించడంతో వారి కుటుంబాన్ని, సామల దుర్గ బాబు తల్లి మరణించడంతో వారి కుటుంబాన్ని, సోమరాయణంపేట గ్రామానికి చెందిన ఆడారి ముసలయ్య రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో వారి కుటుంబాన్ని రమేష్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన వెంట జనసేన పార్టీ తామరాడ గ్రామ అధ్యక్షుడు సుంకరరాజు ఎంపీటీసీ గోకేడ రాజా, కాయల మణికంఠ, తుంగపల్లి గోవింద్, కాయల లక్ష్మణ్, అంకం వీరబాబు, గోకేడ రమణ, సోమరాయణంపేట సర్పంచ్ సంతోష్, రాపేటి చిట్టిబాబు, ఆడారి స్వామి నాగేశ్వర్ ఉన్నారు.



# పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం






బిపిసిఎల్ సీనియర్ సేల్స్ ఆఫీసర్ మురళీకృష్ణ

**గంగవరం/ రాజమహేంద్రవరం , పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్, జూలై 11:** పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం గా ఉండవచ్చని భారత్ పెట్రోలియం కార్పొరేషన్ సీనియర్ సేల్స్ ఆఫీసర్ మురళీకృష్ణ అన్నారు. గురువారం స్వచ్ఛ పక్వాడ కార్యక్రమాన్ని పురస్కరించుకొని రాజమహేంద్రవరం శశి ఇంగ్లీష్ మీడియం పాఠశాల నందు ప్రిన్సిపాల్ లక్ష్మి అధ్యక్షతన స్వచ్ఛ పక్కవాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినిలకు విద్యార్థులకు స్వచ్ఛ పక్వాడ ప్రతిజ్ఞ చేయించి వ్యాసరచన, స్లోగన్ రైటింగ్ లు నిర్వహించారు. ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు నేడు బహుమతి ప్రధానం చేయనున్నట్లు భారత్ పెట్రోలియం సీనియర్ అధికారి మురళీకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ డీలర్ రాజు, కోకో మేనేజర్ కిరణ్ పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

# పోలవరం నిర్వాసితుల సమస్యలపై ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకు వినతి

**జగ్గంపేట, పెన్ పవర్, జూలై 11:** స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కు దేవీపట్నం ఆర్ అండ్ ఆర్ కాలనీకి చెందిన నిర్వాసితులు, దేవీపట్నం మండల మాజీ జడ్పిటిసి సభ్యురాలు సిద్ధ అన్నపూర్ణ, తిరుమల శెట్టి శారద, కుంచనపల్లి రోజా, శేఖర్ తదితరులు తమ సమస్యలపై వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలవరం నిర్వాసితులుగా ఆర్ అండ్ ఆర్ కాలనీలోకి వచ్చిన నాలుగు సంవత్సరాల నుండి మాకు సమస్యలు తీర్చే నాధుడే కరువయ్యారన్నారు. ముఖ్యంగా గత ప్రభుత్వంలో మాకు ప్యాకేజీ సవ్యంగా ఇవ్వలేదని, ఇల్లు నిర్మాణం ప్రారంభించలేదని, భూసేకరణ ప్యాకేజీ కూడా మాకు అందలేదని 714 కుటుంబాలు నిర్వాసితులుగా ఇక్కడ బిక్కుబిక్కుమని బతుకుతున్నామన్నారు. ఎక్కడ ఉపాధి లేక ఉద్యోగాల లేక చదువుకుని ఇంటి వద్దే ఖాళీగా జీవిస్తున్నామని ఇల్లు లేక అద్దె చెల్లించలేక నివసిస్తున్నామని తక్షణం మీరు మా సమస్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి మమ్మల్ని ఆదుకోవాలని ఉపాధి కల్పించాలని, ఇల్లు నిర్మాణం చేపట్టాలని, ఇక్కడ మాకు వ్యవసాయ భూమి చూపించాలని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూను కోరారు. ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ ఈ సమస్యలపై ఢిల్లీ వరకు వెళ్లి పోరాటం చేసామని గోకవరంలో నిర్వాసితులందరితో సమావేశం నిర్వహించి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమైన తర్వాత నిర్వాసితులను తీసుకువెళ్లి ముఖ్యమంత్రి చంద్రబాబుకి సమస్యలు తెలియజేస్తానన్నారు.



# విగ్రహం ధ్వంసం చేసిన వ్యక్తులు అరెస్ట్. వర్గాల మధ్య గొడవలు సృష్టించడానికి ప్రయత్నిస్తే. కఠిన చర్యలు తప్పవు



**ఎస్పీ కార్యాలయం/అమలాపురం పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ జులై 11**
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం నియోజకవర్గం స్థానిక మండలం వెల్ల గ్రామంలో అరుంధతి పేటలో అంబేద్కర్ విగ్రహాన్ని అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేశారని. గ్రామస్తులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ద్రాక్షారామం పోలీసులు కేసు నమోదు చేసి ప్రత్యేక బృందాలుగా క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్, సాంకేతిక పరిజ్ఞానంతో దర్యాప్తు చేశారు. అదే గ్రామానికి చెందిన ఆరుగురు వ్యక్తులు పార్టీ చేసుకుని మద్యం సేవించి విగ్రహం ధ్వంసనికి పాల్పడినట్లుగా దర్యాప్తులో నిర్ధరించి కోర్టు ముందు హాజరపరిచినట్లు మీడియా సమావేశంలో డిఎస్పీ రామకృష్ణ తెలిపారు. అలాగే అంబేద్కర్ విగ్రహాలు ధ్వంసం చేయటం అవమానించడం వంటి కవ్వింపు చర్యలకు పాల్పడిన వివిధ వర్గాల మధ్య గొడవలు సృష్టించడానికి ప్రయత్నిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు ఈ సందర్భంగా కేసును చాకచక్యంగా త్వరితగతిన చేదించిన సీఐ పి. దొరరాజు, ద్రాక్షారామ ఎస్ఐ సురేంద్ర, పామర్రు ఎస్సై జానీ బాషా, రామచంద్రపురం ఎస్ఐ సురేష్ బాబు, మండపేట రూరల్ ఎస్సై చైతన్య, పోలీస్ సిబ్బందిని ఎస్పీ శ్రీధర్, డి.ఎస్.పి రామకృష్ణ అభినందించినట్లు తెలియజేశారు .